

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 89 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 20, ఫిబ్రవరి 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# వందశాతం మళ్లీ.. మనదే అధికారం !



తెలంగాణలో మళ్లీ వందశాతం అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధీమా వ్యక్తం చేశారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక దృష్టి పెడతానని కేసీఆర్ అన్నారు. బుధవారం ఉదయం బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కెసిఆర్ మాట్లాడుతూ .. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని ప్రకటించారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అక్టోబర్, నవంబర్‌లో పార్టీ అధ్యక్ష ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో జరిగింది. భేటీలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలపై కార్యక్రమాల నిర్వహణపై, సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, ప్లీనరి అంశాలపై నేతలతో కేసీఆర్ చర్చించి.. శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేసారు. - హైదరాబాద్,ఫిబ్రవరి19(జై భీమ్ న్యూస్):

- అన్నిరంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం
- కాంగ్రెస్ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పార్టీ సభ్యత్వ నమోదు, ప్లీనరీపై చర్చ
- బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కెసిఆర్



3



## ఛత్రపతి శివాజీకి సిఎం రేవంత్ ఘనంగా నివాళి

హైదరాబాద్,ఫిబ్రవరి19(జై భీమ్ న్యూస్):

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. భారత దేశానికి అపారమైన సేవలు అందించిన శివాజీ మహారాజ్ వీరత్వం, పరిపాలనా నైపుణ్యం స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొని శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి అర్పించారు. శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, పరిపాలనా విధానాలు నేటితరానికి మార్గదర్శకంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సేవలో ప్రతి నాయకుడు పని చేయాలని నేతలు సంకల్పం వ్యక్తం చేశారు. ఇక దేశవ్యాప్తంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా ఆరాధ్య దైవంగా కొలిచే మహారాష్ట్ర ప్రజలు వాడవాడన సంబరాలు జరుపుకున్నారు.



## మా జాతికి న్యాయం జరగాలి

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

అన్ని కులాలకు సమన్యాయం జరిగేలా చూడాలని ఏకసభ్య కమిషన్ చైర్మన్ ను కలిసాం



3

## ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా

న్యూఢిల్లీ(జై భీమ్ న్యూస్)



ఢిల్లీ ముఖ్యమంత్రి ఎవరు అనే ఉత్కంఠకు తెరపడింది. ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా పేరును ఖరారు చేసింది బీజేపీ అధినాయకత్వం. ఆయన నేడు సాయంత్రం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ మేరకు రామ్లీలా మైదానంలో భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. భారతీయ జనతా పార్టీ ముఖ్య నేతలు రాష్ట్ర పరిశీలకులు సమావేశమై ఢిల్లీ ముఖ్యమంత్రి పేరును ఖరారు చేశారు. అనంతరం బిజెపి శాసనసభా పక్ష సమావేశం కూడా జరిగింది. అధిష్ఠానం ఖరారు చేసిన వ్యక్తిని శాసనసభా పక్ష నేతగా బీజేపీ ఎమ్మెల్యేలు ఎన్నుకున్నారు. పార్టీ ఎమ్మెల్యేలు తమ శాసనసభా పక్ష నేతను ఎన్నుకున్న తర్వాత రాజ్ నివాస్లో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరనున్నారు. చివరి వరకు పోటీలో ఉంది వీళ్లే..: ఢిల్లీ ముఖ్యమంత్రి పదవి కోసం చాలా మంది పోటీ పడ్డారు. వడపోస్తూ వచ్చిన బీజేపీ హైకమాండ్ చివరకు నలుగురు అభ్యర్థులను ఎంపిక చేసింది. వారిలో ఒకరిని ఖరారు చేసింది. ఈ పోటీలో చివరి వరకు పోటీ పడింది షాలిమార్ బాగ్ నుంచి ఎన్నికైన రేఖ గుప్తా. న్యూఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్ను ఓడించిన ఎమ్మెల్యే పర్వేష్ వర్మ,రాజౌరి గార్డెన్ నుంచి గెలిచిన మంజీందర్ సింగ్ సిర్సా, రోహిణి నుంచి ఎలక్షైనా ఎమ్మెల్యే విజేందర్ గుప్తా కూడా చివరి వరకు పోటీలో నిలిచారు. ఇద్దరు డీసీఎంలు 26 ఏళ్ల తర్వాత ఢిల్లీ పీఠంపై కూర్చుంటున్న బీజేపీ ఈసారి ఎన్నికల్లో 48 స్థానాలు గెలుచుకుంది. ఇంత ఘన విజయం సాధించిన నేతలు సీఎం కుర్చీ కోసం చాలా గట్టిగానే ప్రయత్నాలు చేశారు. అందుకే ఈసారి ఇద్దరు డిప్యూటీ సీఎంలను కూడా ప్రభుత్వంలో ఉంటారని తెలుస్తోంది. ఇప్పటి వరకు సీఎం కోసం జరిగిన పోటీ ఇప్పుడు డీసీఎం కోసం జరగనుంది. హాజరుకానున్న చంద్రబాబు..: గురువారం మధ్యాహ్నం రాంలీలా మైదానంలో కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారోత్సవానికి సన్నాహాలు జోరుగా సాగుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆయన మంత్రివర్గ సహచరులు, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు సహా ఇతర ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు సహా ఇతర అతిథులు హాజరు కానున్నారు. దాదాపు 50,000 మంది ఈ వేడుకకు వస్తారని ఏర్పాట్లు చేస్తున్నారు.

## వీలైనంత త్వరగా అమలులోకి భూభారతి

భూమిని నమ్ముకున్న కష్టజీవులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

రెవెన్యూ ,హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



వివరాలు 3లో

## భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేశ్ కుమార్

న్యూఢిల్లీ(జై భీమ్ న్యూస్)



భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)గా జ్ఞానేశ్ కుమార్ బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ.. దేశ నిర్మాణానికి తొలి అడుగు ఓటింగ్ అని..18 ఏళ్లు నిండిన ప్రతి భారతీయుడు ఎలక్టర్‌గా మారాలన్నారు. ఎన్నికల సందర్భంగా ఎల్లప్పుడూ ఓటర్లు ఓటు వేయాలని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రకారం,ఎన్నికల చట్టాలు,నియమాలు అందులో జారీ చేసిన సూచనల ప్రకారం,భారత ఎన్నికల సంఘం ఎల్లప్పుడూ ఓటర్లతో ఉంటుందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ స్పష్టం చేశారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# పెట్టుబడిదారీ విధానం నుండి పుట్టే అమానవీయత

**అమెరికా(జై భీమ్ న్యూస్)**

'అతి ఉత్తమమైన పెట్టుబడిదారీ వ్యవస్థ కన్నా, అతి చెత్తదైన సోషలిస్టు వ్యవస్థ కూడా మెరుగ్గా ఉంటుంది' అని ప్రముఖ మార్క్సిస్టు తత్వవేత్త జార్జి లూకాక్స్ ఒక సందర్భంలో అన్నాడు. 1969లో ఒకసారి, మళ్ళీ 1971లో రెండవసారి అతడు ఈ వ్యాఖ్య చేశాడు. అప్పటికి సోవియట్ యూనియన్‌లో, తూర్పు యూరప్ దేశాల్లో అమలులో ఉన్న సోషలిజం గురించి అతనికి సన్నిహితంగా తెలుసు. పశ్చిమ దేశాలలోని వామపక్ష బృందాలు ఈ వ్యాఖ్యపై ఒకింత ప్రతికూలంగానే స్పందించాయి. కాని ఇటీవల అమెరికా నుండి భారత దేశానికి వెళ్ళగొట్టిన పౌరులను, ముఖ్యంగా మహిళలను, చిన్న పిల్లలను, కాళ్ళకు, చేతులకు బేడీలతో, సైనిక విమానాల నుండి దిగుతుండగా చూసినవారికి ఆనాడు లూకాక్స్ అన్నది తప్పకుండా గుర్తుకు వస్తుంది. కనీసం రెండు విషయాల్లో ఆనాటి సోవియట్ యూనియన్ గాని, తూర్పు యూరప్ దేశాలు కాని ఈ నాటి ఏ పెట్టు బడిదారీ దేశం కన్నా చాలా మెరుగైన స్థాయిలో ఉన్నాయి. మొదటిది: అగ్రగామిగా ఉన్న పెట్టుబడిదారీ దేశం అమెరికా తన దేశం నుండి ప్రజలను వెళ్ళగొట్టడం వెనుక కనిపించే జాతి విద్వేషం సోషలిస్టు దేశాలలో అధికారికంగా మచ్చుకైనా కనిపించేది కాదు. దానర్థం సోవియట్ యూనియన్‌లో అప్పుడు ప్రజల మధ్య ఏ జాతి విభేదాలూ లేవని కాదు. వారి మధ్య అక్కడక్కడా పొడచూపిన జాతి విద్వేష భావాలు అక్కడ సోషలిజం కుప్పకూలిన సందర్భంలో బాహాటంగా వెల్లడయ్యాయి. సంపన్న పెట్టుబడిదారీ దేశాల్లోని అభ్యుదయ వాదులు ఈ మధ్య కాలంలో జాతి విద్వేషాలు లేని వాతావరణం కోసం చేసిన ప్రయత్నాలు మనకు తెలుసు. అమెరికన్ సమాజానికి జాతి విద్వేషం లేదని, ఇప్పుడు వ్యక్తమైన జాతివ్యతిరేక ధోరణి ట్రంప్ వల్ల, అంటే ఇప్పుడు అధికారంలో ఉన్న నయా ఫాసిస్టు మూక వలన వచ్చిందే తప్ప మరొకటి కాదని చాలా మంది భావించవచ్చు కూడా. ట్రంప్ చేసేదంతా పెట్టుబడిదారీ విధానమేనని అనవలసిన పని లేదు. కాని, పెట్టుబడిదారీ విధానంతో నిమిత్తం లేని ఒక ధోరణిగా ట్రంప్ వైఖరిని చూడడం తప్పు. ఆధునిక కాలంలో జాతి దురహంకారం అనేది సామ్రాజ్యవాదం నుండే ఉత్పన్నమైంది. ఇక సామ్రాజ్యవాదం అనేది లేని పెట్టుబడిదారీ వ్యవస్థను ఇప్పుడు ఊహించడం కూడా అసాధ్యం. పెట్టుబడిదారీ విధానంలోని అభ్యుదయ వాదులు కూడా సామ్రాజ్యవాదాన్ని కాలం చెల్లిన ఒక దోపిడీ విధానంగా, తిరస్కరించాల్సిన విధానంగా పరిగణించరు. అది అభివృద్ధికి దూరంగా ఉండిపోయిన వ్యవస్థలకు ఆధునికతలను, ప్రగతిని తీసుకువచ్చే ఒక విధానం అని వారు భావిస్తారు. సామ్రాజ్యవాదమే గనుక లేకుంటే అటువంటి వెనుకబడిన వ్యవస్థలు తమంతట తాముగా అభివృద్ధిని సాధించలేవని, సామ్రాజ్యవాదం వలన ఆ వ్యవస్థలకు ఏ కీడూ జరగదని, సామ్రాజ్యవాదాన్ని విస్తరింపజేసే వారు ఒక ఉన్నత జాతికి చెందిన మానవులవడం మూలంగానే వారు ఈ విధంగా తక్కినవారిని ఉద్ధరించగలుగుతున్నారనే అభిప్రాయం అందులో అంతర్లీనంగా ఉంది. నేటి సంపన్న దేశాలలోని అభ్యుదయ వాదుల ఉద్దేశ్యాలు ఎంత మంచివైనప్పటికీ, వారు సామ్రాజ్యవాదాన్ని గనుక తిరస్కరించకపోతే, జాతి విద్వేషానికి తాము అతీతంగా ఉన్నట్టు వారు చెప్పుకోజాలరు. ఇటీవల జరిగిన రెండు యుద్ధాలకూ లభించిన విశాల మద్దతును చూస్తే ఈ 'అభ్యుదయ' శక్తులు సామ్రాజ్యవాదాన్ని తిరస్కరించరని స్పష్టం అవుతోంది. ఆ రెండు యుద్ధాల్లో ఒకటి ఏకంగా ఒక జాతినే నిర్మూలించే లక్ష్యంతో జరిగితే, రెండవది పశ్చిమ దేశాల సామ్రాజ్యవాద విస్తరణ లక్ష్యంతో జరుగుతోంది. అంటే జాత్యహంకారం అనేది సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో అంతర్లీనంగా కొనసాగుతోందని, ఏదో అక్కడక్కడా వ్యక్తం అయ్యే వ్యతిరేకత మాదిరిగా కాకుండా, పాలక వర్గాలలో, ఉదారవాదులతో సహా ఉన్నత స్థాయిలో సైతం వ్యక్తం అవుతోందని గమనించాలి. పెట్టుబడిదారీ వ్యవస్థ సంక్షోభంలో కూరుకున్నప్పుడు ఈ జాత్యహంకారానికి ఒక కొత్త ఊపు వస్తుంది. గుత్త పెట్టుబడి కొందరు నిస్సహాయులైన వలసదారులను "పరాయివారు"గా గుర్తించి వారి కారణంగానే తమ ఆధిపత్యం దెబ్బ తింటోందన్నట్టు చిత్రిస్తాయి. నిజానికి ఇదంతా కార్మిక వర్గాన్ని చీలగొట్టేందుకే ఉద్దేశించిన ఎత్తుగడ. సోషలిస్టు సమాజాలు ఇందుకు పూర్తి భిన్నం. అవి జాత్యహంకారానికి పూర్తి వ్యతిరేకంగా ఉండడమే గాక ఎప్పుడైనా తమ దేశాల్లో జాతి విద్వేష ధోరణులు తలెత్తితే వాటిని బలంగా అణచివేశాయి. ఇలా అణచివేయడం అన్యాయం అని ఎవరైనా వాదించవచ్చు. అది న్యాయమో, అన్యాయమో పక్కన పెడితే అది ఎట్టి పరిస్థితిలోనూ ట్రంప్ మాదిరిగా జాతి విద్వేషాన్ని వ్యక్తం చేసే దశను తలెత్తనివ్వలేదు. ఇక సోషలిస్టు దేశాలు సంపన్న పెట్టుబడిదారీ దేశాలతో పోల్చితే మెరుగైన ధోరణిని వ్యక్తం చేసిన రెండో అంశం పూర్తి స్థాయిలో ఉపాధిని కల్పించడం. నిరుద్యోగం ఉన్నప్పుడు వెలుపల నుండి వలసలు వచ్చినవారి పట్ల ద్వేషం కలిగే అవకాశం ఉంటుంది. ఆ నిరుద్యోగమే లేకపోతే ద్వేషం కలిగేందుకు ప్రాతిపదికే ఉండదు. సంపన్న పెట్టుబడిదారీ దేశాల్లో నిరుద్యోగం పెరుగుతున్నందు వల్లే వలసదారుల పట్ల విద్వేషాన్ని రాజేయడానికి భూమిక ఏర్పడింది. తమ తమ స్వంత దేశాల్లో నిరుద్యోగం బాగా తీవ్రంగా ఉన్నందువల్లే మూడవ ప్రపంచ దేశాల నుండి ప్రజలు అమెరికా వంటి దేశాలకు వలసలు పోవాలనుకుంటారు. ఇలా వలస పోయేవారందరూ పూర్తి నిష్ట దరిద్రులేమీ కాదు. అక్రమ మార్గంలో అమెరికాలోకి ప్రవేశించడానికి గాను దళారీలకు వారిలో ఒక్కొక్కరూ 40 నుండి 50 లక్షల రూపాయల దాకా చెల్లించుకుంటున్నారంటే వారికి ఎంతో కొంత స్తోమత ఉందనే భావించాలి. అయినా వాళ్ళు వలసలు పోదలచుకున్నారంటే అందుకు రెండు కారణాలు ఉండాలి: మొదటిది: మాతృ దేశంలో తనకు తగిన ఆదాయాన్ని ఇవ్వగల ఉద్యోగం లేకపోవడం, రెండవది: అతని సామాజిక హోదా కారణంగా మాతృ దేశంలో తీవ్ర వివక్షతను ఎదుర్కోవలసి రావడం. ఈ రెండు కారణాలకూ వెనుక, తన మాతృ దేశంలో పెట్టుబడిదారీ పంథాలో అభివృద్ధి సాధించాలనే విధానాలు అమలు కావడమే మూల కారణం. దేశ జిడిపి ఎంత వేగంగా పెరిగినా, ఎన్ని లక్షల కోట్ల సైజుకు ఆ దేశపు జిడిపి చేరుకున్నా, పెట్టుబడిదారీ పంథాను అనుసరించినంత కాలమూ, పైన చెప్పిన రెండు కారణాలూ అలానే కొనసాగుతూ వుంటాయి. అందుచేత ప్రజల్లో ఒక సెక్షన్ ఎప్పుడూ విదేశాలకు వలస పోవాలనే అనుకుంటూ వుంటారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాత కూడా ఇక్కడి నుండి బైటకు వలసలు పోవాలనే ప్రజానీకం ఉన్న సమాజం కొనసాగడం సిగ్గుచేటు. అటువంటి వలసలు పోయినందు వలన వారిని జంతువుల మాదిరిగా కాళ్ళూ చేతులూ కట్టేసి వెనక్కి తోలేసే ప్రమాదం ఉందని తెలిసి కూడా అందుకు వారు సిద్ధపడే విధంగా సమాజం వారిని నెడుతోంది. మూడవ ప్రపంచ దేశంలో పెట్టుబడిదారీ పంథాలో అభివృద్ధి సాధించాలనుకుంటే ఇటువంటి పరిస్థితే ఉత్పన్నం ఔతుంది. అసలు అమెరికన్ సమాజం మొత్తంగానే బైట నుండి వచ్చిన వలసదారులతో ఏర్పడినటువంటిది. కాని అక్కడి నుండి ట్రంప్ లాంటివారు తయారై, ఎవరేమంటారో, ఏం పర్యవసానం ఎదురౌతుందోనన్న వెరపు లేకుండా వలసదారులను వెనక్కి పంపేస్తున్నారు.



యూరోపియన్ వలసదారులు తమ ఖండంలో తలెత్తిన తీవ్రమైన నిరుద్యోగాన్ని తప్పించుకోడానికి అమెరికా ఖండానికి పోయి అక్కడి స్థానికుల నుండి భూములను బలవంతంగా స్వాధీనం చేసుకున్నారు. కాని బూర్జువా అర్థశాస్త్ర పండితులు మాత్రం శ్రామిక శక్తి ఎంత వేగంతో పెరుగుతుందో, పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ కూడా అంతే వేగంతో పెరుగుతుంది అంటూ పూర్తి బోగస్ వాదనలను ప్రచారం చేస్తూంటారు. ఆ వాదనే సరైనదైతే ఇప్పుడు అమెరికాకు వలసలు పోతున్న వారందరి వలనా అక్కడ శ్రామిక శక్తి మరింత పెరిగి, దాని వలన అమెరికా ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందాలి కదా? మరి ఆ వలసదారులను వెనక్కి తోలేయడం దేనికి? అమెరికాలో నిరుద్యోగం ఇప్పుడు ఎంత తీవ్రంగా ఉందంటే, ట్రంప్ మాదిరిగా వలసదారులను నిర్దాక్షిణ్యంగా వెనక్కి పంపడాన్ని కూడా అక్కడ స్థానికులు సమర్థించే పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు పరిస్థితి ఎంత అపహాస్యంగా తయారైందంటే, జర్మనీలో అత్యంత వామపక్ష పార్టీగా పరిగణించబడే సహ్రా వేజెన్‌నెక్ట్ నాయకత్వంలోని పార్టీ కూడా (ఇది తన మాతృ సంస్థ అయిన డై లింక్ నుండి విడగొట్టుకుంది. ఆ పార్టీ నాటో సాగిస్తున్న యుద్ధాలకు మద్దతునివ్వడమే విడగొట్టుకోడానికి కారణం) జర్మనీ లోని మితవాద అధికార పార్టీల కంటే వలస కార్మికుల విషయంలో భిన్నంగా ఏమీ లేదు. వలసదారుల స్వదేశాలలోనూ, వాళ్ళు వలస పోదలుచుకున్న దేశాలలో కూడా నిరుద్యోగం సర్వత్రా నెలకొంది. పెట్టుబడిదారీ వ్యవస్థ కొనసాగినంత కాలమూ ఈ నిరుద్యోగం వెన్నాడుతూనే వుంటుంది. పైగా సంక్షోభ కాలాల్లో మరింత ముదిరిపోతుంది. ఆ క్రమంలోనే అమానవీయంగా మనుషుల్ని పశువుల మాదిరిగా వెనక్కి తోలేయడం వంటివి కానవస్తాయి. సోషలిస్టు దేశాలు ఇందుకు పూర్తి భిన్నంగా ఉండేవి. ఆ దేశాలు నిరుద్యోగాన్ని కాకుండా శ్రామికుల కొరతను ఎదుర్కొన్నాయి. ప్రముఖ హంగేరియన్ ఆర్థికవేత్త జానోస్ కొర్నారు ఎంత మాత్రమూ సోషలిస్టు కాదు. కాలెక్కి సూత్రాన్ని అనుసరించి అతగాడు "డిమాండ్ కొరతను ఎదుర్కొనే వ్యవస్థ"కి, "వనరుల కొరతను ఎదుర్కొనే వ్యవస్థ"కి మధ్య తేడాను చూపించే ప్రయత్నం చేశాడు. పెట్టుబడిదారీ వ్యవస్థలో డిమాండ్‌కు కొరత ఉంటుందని, అదే సోషలిజంలోనైతే వనరులకి కొరత ఉంటుందని అతడు వాదించాడు. మాజీ సోషలిస్టు దేశాలలో సరుకులకు కొరత, రేషనింగ్, పొడుగాటి క్యూలు దర్శనం ఇచ్చేవి. దానికి కారణం అక్కడ ప్రజలు ఉత్పత్తి చేసినదాని కన్నా వారి వద్దనున్న కొనుగోలు శక్తి ఎక్కువ. అంటే వారి వద్దనున్న మానవ వనరులతో సహా అన్ని వనరులనూ వారు ఉపయోగించు కున్నా, ఇంకా వారి కొనుగోలు శక్తికి సరిపడా అక్కడ ఉత్పత్తి లేదని మనం గ్రహించాలి. నిజానికి ఆధునిక కాలంలో పూర్తి స్థాయిలో ఉపాధి కల్పన సాధించగలిగినది కేవలం సోషలిస్టు దేశాలు మాత్రమే. అందుకే అక్కడ కార్మికుల కొరత తీర్చడం కోసం మహిళలలో ఉద్యోగాలు చేసేవారి సంఖ్య గణనీయంగా పెరిగింది. దాని వలన బలమైన సామాజిక ప్రభావాలు కలిగాయి. ఉద్యోగాలు పొందడం వలన, అక్కడి ప్రజలు నిరుద్యోగం ఫలితంగా కలిగే అవమాన భారం నుండి తప్పించుకున్నారు. ఇప్పుడు వాస్తవంగా ఉనికిలో కొనసాగుతున్న సోషలిస్టు దేశాలకు వ్యతిరేకంగా కూడా చాలా రాతలు రాస్తున్నారు. వారిలో కొందరు వామపక్షవాదులు కూడా ఉన్నారు. ఈ రచనల వలన పెట్టుబడిదారీ విధానానికి ప్రత్యామ్నాయం లేదు అనే అభిప్రాయం బలంగా కలుగుతోంది. కాని వాస్తవం దానికి పూర్తి భిన్నం. మనం పెట్టుబడిదారీ విధానాలను అమలు చేస్తున్నంత కాలమూ చాలామంది శత కోటీశ్వరులను తయారు చేయవచ్చేమో కాని సామ్రాజ్యవాదుల పాలన నాటి నుండి మనల్ని వెంటాడుతున్న 'తక్కువ స్థాయి భారతీయులు' అనే అవమానకర ముద్ర మాత్రం మనల్ని వెంటాడుతూనే వుంటుంది. సాధారణ కార్మికులు పశువుల మాదిరిగానే చూడబడతారు. ఒకవేళ వాళ్ళు మన దేశాన్ని విడిచి పెట్టి వేరే దేశాలకు తరలిపోయినా, అక్కడి నుండి వాళ్ళు కాళ్ళకు, చేతులకు సంకెళ్ళతో మళ్ళీ వెనక్కి పంపబడతారు. ఒక్క సోషలిస్టు సమాజం మాత్రమే ఈ నిరుద్యోగం అన్న శాపం నుంచి మనల్ని విముక్తి చేయగలదు. బోనులోని జంతువుల స్థాయి నుండి మనకి విముక్తి లభించగలదు. గత కాలపు పొరపాట్ల నుండి నేర్చుకుని మెరుగైన పద్ధతిలో సోషలిజం నిర్మాణం వైపు పాటు పడడమే పరిష్కారం.

# ప్రమాదంలో ప్రజాస్వామ్యం

డాక్టర్, బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

**జై భీమ్ డెస్క్(హైదరాబాద్)**

జనతా పార్టీ విచ్ఛిన్నం తర్వాత 1980 ఎన్నికల్లో జనసంఘ్ మూలాలు ఉన్న వారు భారతీయ జనతా పార్టీ (బిజెపి)గా ఏర్పడి పోటీ చేసి కేవలం రెండు ఎంపి స్థానాలకు ఆ పార్టీ పరిమితమైంది. జనసంఘం మూలాలు, ఆర్ఎస్ఎస్ అండదండలు ఉండడం వలన భారత రాజకీయాలలో 2000 నాటికి బిజెపి అధికారం చేపట్టే స్థాయికి ఎదగగలిగినప్పటికీ వారు కేవలం హిందూ మత సెంటు మెంట్ మాత్రమే వాడుకున్నారు. ఇక గుజరాత్‌లో గోద్రా అల్లర్ల నుంచి బిజెపి కొత్తశకానికి నాంది పలికింది. హిందూ మతోన్మాదం రెచ్చగొట్టడం, పరమతంపై దాడులు చేయడం,పురిగొల్పడం వరకు ఆ పార్టీ ఆలోచనలు విస్తరించాయి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ మారిన బిజెపి పరిస్థితి పట్ల చాలా ఉదాసీనంగా వ్యవహరించారు. బిజెపి మారిన దూకుడుకు నరేంద్ర మోడీ, అమిత్ షా ల నాయకత్వంలో బిజెపి ఓ విశాల ప్రయోగశాలగా మారింది. కాంగ్రెస్ యుపిఎ రెండు ప్రభుత్వాల కుంభకోణాలు ఎండగట్టడంలో భాగంగా అవినీతి వ్యతిరేక ఉద్యమం అన్నాహజారే నేతృత్వంలో మొదలైంది. ఈ నేపథ్యంలో అనూహ్యంగా బిజెపి రాజకీయ పట్టు నరేంద్ర మోడీ, అమిత్ షాల చేతికి చిక్కాయి.2014 నుండి అధికారంలోకి వచ్చిన బిజెపి సరికొత్త ఆటకు తెరలేపింది. అధికారం స్థిరపరుచుకోవడం,ఉన్న అధికారంతో ప్రత్యర్థులను దెబ్బ తీయడం,పాలనలో సంఘ్‌పరివార భావశైలిని నిర్ణయాలుగా స్వీకరించడం మొదలైనప్పటికీ సుష్మా స్వరాజ్, మనోహర్ పాలేకర్, నితిన్ గడ్కరీ లాంటి మధ్యేవాద బిజెపి నేతలు కేబినెట్‌లో ఉండటం ఎన్‌డిఎ పక్షాల వలన మొదటిసారి ప్రభుత్వాన్ని చాలా బ్యాలెన్స్‌గా నడిపారు. అయితే భావజాల వ్యాప్తిలోనూ, సంఘ్‌పరివార్ ఆలోచనలను వ్యాప్తి చేయడంలో కీలక భూమికనే నిర్వర్తించారు. ఆ అయిదేళ్ళ కాలంలో జరిగిన రాజకీయ సంఘటనలన్నీ తమకు అనుకూలంగా మార్చుకోగలిగారు. ఇక 2019లో ప్రాంతీయ పార్టీల మధ్య సయోధ్య లేకపోవడం, కాంగ్రెస్ పార్టీలో నాయకత్వ ఏకీకరణ లేకపోవడం, ప్రతిపక్షాల బలహీనత మూలంగా అప్పటికే అధికారంలో ఉన్న బిజెపి తిరిగి అత్యంత మెజారిటీతో కేంద్రంలో సొంతంగా అదికారంలోకి వచ్చింది. దీనితో కేంద్రంలో మోడీ, అమిత్ షాల ఎత్తుగడలు సంఘ పరివార్ ఎజెండాను నేరుగా అమలు జరపడానికి కృషి చేశారు. ఎన్‌డిఎ పక్షాలను లెక్కచేయని స్థితిలో టిడిపి, శివసేన, నితీష్ లాంటివారు ఒక దశలో దూరం అయ్యారు కూడా? ఇక్కడ బిజెపికి కలిసివచ్చిన అంశం ఏమంటే దేశంలో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు సరైన సైద్ధాంతిక భూమికి లేక పోవడం, అధికారం కోసం అర్రులు చాచడం! కొందరు లొంగిపోయి వ్యవహారం చేస్తే, మరి కొందరినైతే తన అంగ, అర్థ, రాజకీయ బలాలతో రాష్ట్ర లను వినియోగించి రాష్ట్ర ప్రభుత్వాలను కూలగొట్టింది. కొన్ని పక్షాలను నిలువునా చీల్చి తమకు అనుకూలంగా మార్చుకుంది. ఇదే సమయంలో తమకున్న అధికార బలాన్ని, రాజకీయ చతురతతో, ఎత్తుగడలతో ఐటి, సిబిఐ, ఇడి ఎన్నికల కమిషన్ లాంటి రాజ్యాంగ సంస్థలను వాడుకుందనే ఆరోపణలు సైతం బిజెపి మూటగట్టుకుంది. ఇక్కడ ఆశ్చర్యకర విషయమేమంటే! ఈ సంస్థల దాడులు, కేసులు ఉన్న అనేక మంది బిజెపి పంచన చేరి వాటి నుండి బయటపడి అధికార అందలాలు అందుకోగా, రాజీపడని మరికొందరు నేతలు దారుణమైన కేసులు, అణచివేతలతో జైలు పాలయ్యారు. లాలూ ప్రసాద్ యాదవ్, మమత బెనర్జీ, కెసిఆర్, డికెశివకుమార్, సంజయ్ రౌత్, హేమంత్ సోరెన్ తోపాటు అవినీతి వ్యతిరేక ఉద్యమం ద్వారా ఉనికి లోనికి వచ్చిన కేజ్రీవాల్‌తో సహా అందరినీ ఆ చక్రబంధంలో ఇరికించి ఆటలాడుకున్నారు. ఇదే సమయంలో తమ సంఘభావజాలం అమలులో భాగంగా ఎన్ఆర్‌సి, జమ్మూ కశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు, మణిపూర్ ఎడతెగని మత హింస, అయోధ్యలో రామాలయ నిర్మాణంతోపాటు హిందూ భావజాలం వ్యాప్తిలో అనేక దాడులు, ఘర్షణలకు అవకాశం కల్పించారు. ఇదే సమయంలో తమ భావజాలానికి ప్రమాదకరమని భావించిన మేధావులు, రచయితలు, ప్రజాస్వామికవాదులు అనేక మందిపై దేశద్రోహం చట్టం క్రింద, భీమా కోరేగావ్ కేసు, అర్బన్ నక్సలైట్ల పేరుతో జైలుపాలు చేశారు. ఇప్పటికీ వారంతా హక్కుల నేపథ్యం, కేవలం ప్రగతిశీల భావాలు కలిగి ఉన్న నేరానికి ఏళ్ళ తరబడి విచారణ ఖైదీలుగా జైళ్ళలో మగ్గుతుండగా, స్టాన్ స్వామి, సాయిబాబా లాంటివారు అంతిమ శ్వాస విడిచారు. ఒక రకంగా ఇటలీ, జర్మనీలో రాజకీయ పక్షాల మాదిరిగా తమ వ్యతిరేక భావజాలాన్ని గానీ, తనకు వ్యతిరేక పాలక పక్షాలను గానీ బిజెపి సహించలేకపోతుంది అనే ఆరోపణ ఉంది? ప్రజాస్వామ్య భావన పలుసందర్భాల్లో అపహాస్యం చేయబడింది. దేశంలో కీలకమైన రైతులు, కార్మికుల విషయంలో కూడా తెచ్చిన చట్టాలు తమ భావజాలానికి కనుగుణంగా ఉండడం, చివరకు రైతుల దీర్ఘకాలిక ఉద్యమానికి బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తలవంచక తప్పని స్థితి వచ్చింది. ఆశ్రిత పెట్టుబడిదారి వర్గాన్ని ప్రోత్సహిస్తూ వాటి వాటాల కొనుగోలు ద్వారా మీడియా సంస్థలను నియంత్రణ చేసే స్థాయికి బిజెపి చేరుకుందనే విమర్శలు ఉన్నాయి. బిజెపి ప్రాంతీయ పార్టీలను తన రాజకీయ క్రీడలో పావులుగా చేసుకొని 2024 ఎన్నికల్లో సైతం తన పాత మిత్రులు చంద్రబాబు, నితీష్ కుమార్‌లను దగ్గర చేసుకొని స్వల్ప మెజారిటీతో అధికారం మూడవసారి చేపట్టింది. మూడుసార్లు ఢిల్లీ సిఎంగా పని చేసిన కేజ్రీవాల్‌ను తీవ్రవాదుల మద్దతుదారుగా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అర్బన్ నక్సలైట్ గా ముద్రవేయడం ప్రతిపక్షాలను సహించలేని అసహనం నుండి ఉద్భవించిన విమర్శలే!.





డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# వందశాతం మళ్లీ మనదే అధికారం





**అన్నిరంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం**

**కాంగ్రెస్ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**పార్టీ సభ్యత్వ నమోదు, ప్లీనరీపై చర్చ**

**బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కెసిఆర్**

**హైదరాబాద్,ఫిబ్రవరి19(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో మళ్లీ వందశాతం అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధీమా వ్యక్తం చేశారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక దృష్టి పెడతానని కేసీఆర్ అన్నారు. బుధవారం ఉదయం బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కెసిఆర్ మాట్లాడుతూ .. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని ప్రకటించారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అక్టోబర్, నవంబర్‌లో పార్టీ అధ్యక్ష ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో జరిగింది. భేటీలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలపై కార్యక్రమాల నిర్వహణపై, సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, ప్లీనరి అంశాలపై నేతలతో కేసీఆర్ చర్చించి.. శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావం మొదలు ఇప్పటి వరకు సుదీర్ఘ ప్రస్థానాన్ని పార్టీ నేతలకు గుర్తు చేశారు. ఉద్యమం, తెలంగాణ అభివృద్ధి కోసం చేసిన కృషిని వివరించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని.. ప్రజల కోసం పోరాటం చేయాలని శ్రేణులకు కేసీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదని స్పష్టం చేశారు. ప్రజల కష్టాలు బీఆర్ఎస్‌కు మాత్రమే తెలుసునన్నారు. వందశాతం మళ్లీ అధికారంలోకి వస్తామని చెప్పారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ కాంగ్రెస్ పాలనలో మళ్లీ వెనక్కి వెళ్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు. భారాస మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదు. ప్రజల కష్టాలు భారాసకు మాత్రమే తెలుసు. వంద శాతం మళ్లీ అధికారంలోకి వస్తాం. పోరాడి సాధించుకున్న తెలంగాణ మళ్లీ వెనక్కిపోతోంది. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలి.'ఏడాది పొడవునా భారాస రజతోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలి. ఏప్రిల్ 10న హైదరాబాద్‌లో భారాస ప్రతినిధుల సభ. రజతోత్సవ కార్యక్రమాల కోసం సబ్ కమిటీలు ఏర్పాటు చేయాలి. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక నుంచి దృష్టి సారిస్తాం అని అన్నారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఉంటుంది. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు సభ్యత్వ నమోదు. ఆ తర్వాత సంస్థాగత కమిటీల ఏర్పాటు. అక్టోబరు, నవంబర్‌లో పార్టీ అధ్యక్షత ఎన్నిక. పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అందరూ కష్టపడాలి. ఒక్కసారి ఓటమికే కొట్టుకుపోయే పార్టీ కాదు భారాస. ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించిన పార్టీ. ఎమ్మెల్యేలు పార్టీ మారిన 10 స్థానాల్లో ఉప ఎన్నికలు ఖాయం. ప్రజల్లో ప్రభుత్వం గ్రాఫ్ పడిపోతోంది.. ఇక లేవదు. పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ పటిష్ఠంగా నిర్మించాలి. పార్టీ, ప్రజల శాశ్వత విజయం కోసం పనిచేయాలి' అని కేసీఆర్ సూచించారు. అంతకు ముందు ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రం నుంచి కేసీఆర్ తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు తెలంగాణ భవన్ వద్ద పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ ఎంపీలు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు హాజరయ్యారు.

## మా జాతికి న్యాయం జరగాలి

**పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**

**అన్ని కులాలకు సమన్యాయం జరిగేలా చూడాలని ఏకసభ్య కమిషన్ చైర్మన్ ను కలిసాం**

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

వర్గీకరణ పై షమీమ్ అక్తర్ రిపోర్ట్ సరిగా చూడకుండా క్యాబినెట్ ఆమోదించి..పూర్తి చర్చ జరగకుండా ప్రభుత్వం అసెంబ్లీ లో తీర్మానం చేసింది. కమిషన్ రిపోర్టు లోపాలు సరి చేయాలని సీఎం కు సూచించాం. మేం చెప్పిన అభ్యంతరాలను ముఖ్యమంత్రి పరిగణనలోకి తీసుకొని షమీమ్ అక్తర్ కమిషన్ గడువు పెంచారు. అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి,సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి ధన్యవాదాలు. ఎస్సీ వర్గీకరణ నివేదికలో ఉన్న లోపాలను కమిషన్ కు చదివి వినిపించాం. హేతుబద్ధత,న్యాయ సమ్మతంగా జరపాలని సుప్రీం కోర్టు సూచించింది. అవి ప్రస్తుత కమీషన్ నివేదికలో మిస్ అయ్యాయని తెలియజేయడం జరిగింది. అత్యంత వెనుకబడిన కులలైనా బుడగజంగం,డక్కలి మాంగ్ వంటి కులాలను అభివృద్ధి చెందిన పంబాల,మన్నె కులాలతో కలిపివారికి ఒక శాతం రిజర్వేషన్ కేటాయించారు. దీనివల్ల వెనుకబడిన కులాలు మళ్ళీ దోపిడీకి గురవుతాయి. అత్యంత వెనుకబడిన కులాల వారికి 171625 జనాభాను ప్రామాణికంగా తీసుకుని 1% రిజర్వేషన్ కేటాయించారు.

## వీలైనంత త్వరగా అమలులోకి భూభారతి

**భూమిని నమ్ముకున్న కష్టజీవులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం**

**రెవెన్యూ ,హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

వీలైనంత త్వరగా భూభారతి చట్టాన్ని అమలులోకి తీసుకువస్తామని రెవెన్యూ,హౌసింగ్,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. క్షుణ్ణంగా,సమగ్రంగా పరిశీలించి చిన్న చిన్న పొరపాట్లకు తావులేకుండా డ్రాఫ్ట్ భూభారతి విధివిధానాలను తయారు చేయాలని అధికారులకు సూచించారు.భూభారతి చట్టానికి సంబంధించి విధి విధానాల రూపొందించడంపై ఎం.సీ.హెచ్. ఆర్డిఓ లో కలెక్టర్లు,ఇతర ఉన్నతాధికారులతో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న వర్క్ షాప్ లో రెండవ రోజు బుధవారం నాడు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూమి మనిషి జీవనాధారం.అది కేవలం ఆస్తి మాత్రమే కాదు, రైతుల ఉపాధి,జీవితానికే పునాది అని రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు తెలంగాణలో భూమికి సంబంధించి అనేక సమస్యలు వున్నా,గత ప్రభుత్వ నిర్వాకం వల్ల వాటికి సరైన పరిష్కారం దొరకలేదు.గతంలో తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల సమస్యలు మరింత తీవ్రమయ్యాయి.రైతులు తమ భూములను కోల్పోవాల్సి వచ్చింది.తొందరపాటు నిర్ణయాలతో రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించింది.సామాన్యులకు రెవెన్యూ సేవలను దూరం చేసింది.ఈ పరిస్థితికి పరిష్కారంగా,తెలంగాణ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చింది.ఈ చట్టం రైతుల భూములకు భద్రత కల్పించడంతో పాటు,భూ రికార్డులను కచ్చితంగా పరిరక్షించడానికి రూపొందించబడింది. సామాన్యులకు రెవెన్యూ సేవలు అందుబాటులోకి తేవడం ప్రభుత్వ ఆస్తులు,భూములను పరిరక్షించడం ప్రధాన బాధ్యతగా తమ ప్రభుత్వం పనిచేస్తుంది. వీటిని దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు.భూమిని నమ్ముకుని బతికే కష్టజీవులను ఈ ప్రభుత్వం కంటికి రెప్పలా కాపాడుకుంటుందన్నారు రైతుకు భూమికి సంబంధించి ఏ కష్టం వచ్చినా రెవిన్యూ కార్యాలయాలలో పరిష్కారం లభించేలా విధి విధానాలను తయారు చేస్తామన్నారు. సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్, భూ చట్టాల నిపుణుడు సునీల్, సిసిఎల్ఎ పీడీ ,సిఎం ఆర్ వో మకరంద్.సిసిఎల్ఎ సహాయ కార్యదర్శి లచ్చిరెడ్డి,పలు జిల్లాల కలెక్టర్లు,ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఫామ్‌హౌజ్ వీడారు..కానీ ప్రజలను చేరుకోలేరు

**ఉప ఎన్నికలంటూ కార్యకర్తలను నమ్మించే యత్నం**

**కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ ఎంపి చామల**

**హైదరాబాద్,ఫిబ్రవరి19(జై భీమ్ న్యూస్):**

ఉప ఎన్నికలంటూ ..బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యాఖ్యలపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ త్వరలో ఉప ఎన్నికలు వస్తాయి అంటున్నారు. ఐదు ఏండ్ల వరకు ఉప ఎన్నికలు వచ్చే అవకాశం లేదు. లోకల్ బాడీ ఎన్నికల్లో కూడా మీకు ఉనికి లేదు. అందుకే కేసీఆర్ ఇలాంటి మెసేజ్ లు ఇస్తున్నారని మండిపడ్డారు. ఇదంతా కేవలం కార్యకర్తల్లో ధైర్యం నింపడానికేనని అన్నారు. ఫామ్ హౌస్ నుంచి బయటకు వచ్చి కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయిందని కార్యకర్తల ముందు అంటున్నారు. కేవలం కార్యకర్తలను ఉత్తేజ పర్చడానికే కేసీఆర్ కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయింది చెప్పారు. ఆయనకు చిత్తశుద్దే లేదు. చిత్త శుద్ధి ఉంటే ప్రతిపక్ష నేతగా అసెంబ్లీ కి వచ్చి ప్రజల సమస్యలు చర్చించే వారుని ఎంపీ కిరణ్‌కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా.. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశర చేశారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలో ఉపఎన్నికలు వస్తాయని బాంబు పేల్చారు. 'సిల్వర్ జూబ్లీ వేడుకలే ఇంపా÷-టగ్గ÷ంట్. ఈ సీఎం ఇంతలా ప్రజల్లో వ్యతిరేకత ఇంత తొందరగా వస్తుందనుకోలేదు. మనం ప్రతి సంవత్సరం ఆదాయం పెంచుకుంటూ పోయాం. ఈ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆదాయం పడిపోతుంది. అదే అధికారులు ఉన్నారు. కానీ ఈ ప్రభుత్వానికి చేయించుకోవడం రావడం లేదు. త్వరలో ఉపఎన్నికలు వస్తాయి.

## రైతులకు కేంద్రం శుభవార్త

**24న పిఎం కిసాన్ నిధులు విడుదల**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి19(జై భీమ్ న్యూస్):**

దేశవ్యాప్తంగా ఉండే రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. అన్నదాతల పెట్టుబడుల సహాయార్థం ఇచ్చే పిఎం కిసాన్ పథకం 19వ విడత విడుదల తేదీని కేంద్రం ప్రకటించింది. బిహార్‌లోని భాగల్పూర్‌లో ఈ నిధులను ప్రధాని నరేంద్రమోదీ 24న విడుదల చేస్తారు. తద్వారా ఇందులో నమోదు చేసుకున్న ప్రతి రైతు ఖాతాలో రూ.2వేలు జమా కానున్నాయి.ఈ పథకం దార్వా 9.7 కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరుతుందని అధికారులు తెలిపారు. ఈ నిధులను అందుకోవాలంటే.. ఇ-కెవైసి పూర్తి చేసి.. ఎన్పిసిఐ, ఆధార్‌తో అనుసంధానించిన బ్యాంకు ఖాతా ఉండటం తప్పనిసరి. పిఎం కిసాన్ వెబ్‌సైట్‌లో తమ స్టేటస్ కానీ, రైతుల పేరు ఉందో లేదో తెలుసుకోవచ్చని అన్నారు. అంతేకాక.. పిఎం కిసాన్ యాప్ కూడా అందులో ఉందని పేర్కొన్నారు..

## మిర్చి రైతులు ఇప్పుడు గుర్తుకు వచ్చారా?

**జగన్ తీరుపై మాజీమంత్రి సోమిరెడ్డి విమర్శలు**

**గుంటూరు,ఫిబ్రవరి19(జై భీమ్ న్యూస్):**

జగన్ మిర్చి యార్డుకు వెళ్లడం హాస్యాస్పదంగా ఉందని తెదేపా సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. మంగళగిరిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జగన్ హయాంలో మిర్చి రైతులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారన్నారు. వైకాపా ప్రభుత్వంలో వ్యవసాయశాఖను మొత్తానికే మూసేశారని మండిపడ్డారు. మిర్చి పంటకు తెగుళ్లు వస్తే జగన్ పట్టించుకోలేదని, కనీసం రైతులకు స్ప్రేయర్లు కూడా జగన్ ప్రభుత్వం ఇవ్వలేదని దుయ్యబట్టారు. '201419, 201924 మధ్య రైతులకు ఎవరేం చేశారో చర్చకు సిద్ధంగా ఉన్నాం. వైకాపా హయాంలో రైతు ఆత్మహత్యలు ఎక్కువ జరిగాయి. ధాన్యం కొన్న ఆరు నెలలకు జగన్ డబ్బులు ఇచ్చారు. రేపు చంద్రబాబు దిల్లీ వెళ్తారు. అక్కడ కేంద్రమంత్రిని కలిసి మిర్చి రైతుల సమస్యల గురించి వివరిస్తారు. మరి జగన్ దిల్లీ వెళ్లినప్పుడు ఏనాడైనా రైతుల గురించి మాట్లాడారా? జైలు, బెయిల్ గురించి తప్ప మరో అంశం చెప్పారని సోమిరెడ్డి ప్రశ్నించారు.

## వనపర్తి జిల్లాలో బర్డ్ ఫ్లూ కలకలం.. 4 వేల కోళ్లు మృతి



**వనపర్తి(జై భీమ్ న్యూస్)**

తెలంగాణలో బర్డ్ ఫ్లూ విస్తృతంగా వ్యాపిస్తోంది. ఒకేసారి నాలుగువేల కోళ్లు మృతి చెందడం తీవ్ర కలకలం రేపుతోంది.వనపత్తి జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. వనపర్తి జిల్లా ,జిల్లాలోని బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోంది. మదనపురం మండలం కొన్నూరు గ్రామంలో శివకేశవరెడ్డి అనే రైతుకు చెందిన కోళ్ల ఫామ్‌లో 4000 కోళ్లు మృత్యువాతపడ్డాయి. బర్డ్ ఫ్లూ వ్యాధితో ఇంత పెద్ద సంఖ్యలో కోళ్లులో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఎప్పటి లాగే ఈరోజు ఉదయం రైతు శివకేశవరెడ్డి కోళ్లఫామ్‌కు వచ్చి చూడగా వేల సంఖ్యలో కోళ్లు చనిపోయి కనిపించాయి. దీంతో వాటిని గుంతలో పోడ్చేశారు. అయితే నాలుగువేళ్ల కోళ్ల మృతిపై వెటర్నరీ అధికారులకు రైతు సమాచారం ఇచ్చాడు. అయితే అధికారులు పట్టించుకోకపోవడంతో రైతు ఆగ్రహం వ్యక్తం చేకోళ్లు చనిపోవడంపై రైతు మాట్లాడుతూ.. ఇన్ని కోళ్లు చనిపోవడానికి కారణం ఏంటో చెప్పాలని.. తనకు న్యాయం చేయాలని కోరారు. బర్డ్ ఫ్లూ వల్లే కోళ్లు చనిపోయాయని అనుకుంటున్నానని.. దానిపై అధికారులు నిర్ధారణ చేయాలన్నారు. ప్రతీసారి తనకు కోళ్లపై లాభం వచ్చేదని.. కానీ ఈసారి మాత్రం పూర్తి నష్టపోయాయనని న్యాయం చేయాలని రైతు కోరుతున్నారు. కాగా.. 5500 కోళ్ల కెపాసిటీతో నిర్మించిన శివకేశవరెడ్డికి చెందిన కోళ్లఫామ్‌లో నాలుగువేల కోళ్లు మృత్యువాతపడ్డాయి. ఈ కోళ్లను ప్రీమియర్ కంపెనీ నుంచి సాకుతున్నాడు రైతు. అయితే నిన్నటి నుంచి కోళ్లు చనిపోవడాన్ని గుర్తించిన శివకేశవ రెడ్డి కంపెనీ యాజమాన్యానికి ఫోన్‌లో సమాచారం అందించారు. అయితే దీన్ని తేలిగ్గా తీసుకున్న కంపెనీ యాజమన్యం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని రైతుకు చెప్పింది.

## పకడబ్బందీగా.. ఎల్ఆర్ఎస్ అమలు

**ఎల్ఆర్ఎస్‌పై మంత్రుల సమీక్ష**

**హైదరాబాద్,ఫిబ్రవరి19(జై భీమ్ న్యూస్):**

అనధికార లేఔట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు తెచ్చిన ఎల్.ఆర్.ఎస్.ను మరింత పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎల్ఆర్ఎస్ పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్ బాబు బుధవారం సమీక్ష నిర్వహించారు. గత నాలుగేళ్లుగా ఎ÷-లాట్లు కొనుగోలు చేసిన వారికి కూడా క్రమబద్ధీకరణకు అవకాశం ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. పది శాతం ఎ÷-లాట్లు రిజిస్టరైన లేఅవుట్లలో మిగిలిన ఎ÷-లాట్ల క్రమబద్ధీకరణకూ అవకాశం ఇవ్వనున్నారు. మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ ఫీజు చెల్లిస్తే 25శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయించారు. నిషేధిత జాబితాలోని భూముల పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రులు ఆదేశించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్దే చెల్లింపులు చేసి ఎ÷-లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# సామాజిక న్యాయం లేకుండా ముందస్తు బడ్జెట్ సమావేశాలు - ముఖ్యమంత్రి చంద్రు



**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

సామాజిక న్యాయం కోసం కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య నిర్వహిస్తున్న ముందస్తు బడ్జెట్ సమావేశాలకు మైనారిటీ నేతలనీ ఆహ్వానించకపోవడం సామాజిక న్యాయ భావనకు ముప్పు తెస్తోందని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ముఖ్యమంత్రి చంద్రు ముఖ్యమంత్రికి రాసిన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఇప్పటికే పలు సంఘాలు, దళిత, వెనుకబడిన తరగతుల నాయకులతో సమావేశాలు నిర్వహించి వారి పలు డిమాండ్లను విని బడ్జెట్‌ను రూపొందించారు. కానీ అదే విధంగా రాష్ట్రంలోని మైనారిటీల సమావేశం ఇంతవరకు జరగలేదు, ఇది సామాజిక న్యాయ భావనకు ముప్పు కలిగిస్తుంది. తన కేబినెట్‌లో ఒక్క కీలక మంత్రి మాత్రమే మైనారిటీలందరి గొంతుకగా కనిపిస్తున్నారని ఆయన లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని మైనారిటీల్లో ముస్లిం సమాజంతో పాటు క్రిస్టియన్, జైన, బౌద్ధ, పార్సీ, సిక్కు వర్గాలు కూడా ఉన్నారని, ఈ రోజుల్లో పాలకులు వాటిని మరిచిపోతున్నారని తెలుస్తోంది. కావున, మైనారిటీలలోని అన్ని వర్గాల నాయకులను తక్షణమే తమ ప్రీ-బడ్జెట్ సమావేశానికి పిలిచి, వారి అనేక సంవత్సరాల సామాజిక, ఆర్థిక, విద్యా మరియు రాజకీయ డిమాండ్లను నెరవేర్చి నిజమైన సామాజిక భావనను పెంపొందించాలని ముఖ్యమంత్రి చంద్రు తన లేఖలో కోరారు.

# జీవితంలో నిలదొక్కుకునేందుకు పదవ తరగతి పరీక్షలు టర్నింగ్ పాయింట్

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**ఖిలా వరంగల్ ఏబీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలించిన కలెక్టర్**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ఇష్టపడి బాగా చదువుకొని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని పదవ తరగతి విద్యరులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హితవు పలికారు. బుధవారం సాయంత్రం వరంగల్ నగరంలోని ఖిలా వరంగల్ అరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్య శారద ఆకస్మిక సందర్శించి 10వ తరగతి విద్యార్థులకు భోదిస్తున్న ప్రత్యేక తరగతులు, అందిస్తున్న స్నాక్స్ ను పరిశీలించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహనా కల్పించారు. తరగతి గదిలో విద్యార్థులను పలు సబ్జెక్టుల్లో ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. పదిలో, పదికి పది పాయింట్లు సాధించాలని అన్నారు. మీరు పది సంవత్సరాల తరువాత ఎటువంటి ఉద్యోగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో, ఆ ఆలోచనకు ఇప్పుడే అంకురార్పణ చేసేసుకోవాలని అన్నారు. జీవితంలో నిలదొక్కుకొనేందుకు పదవ తరగతి పరీక్షలు టర్నింగ్ పాయింట్ అని అన్నారు . ప్రణాళిక బద్దంగా చదివి ఉత్తమ ఫలితాలు సాదించాలని సూచించారు. విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయకుండా, లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదల తో బాగా చదివి ఉన్నత స్థానాలలో నిలబడి ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. కష్టపడుతూ ఇష్టపడి చదువుకోవాలని అన్నారు . విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ పదవ తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు పరీక్షలు రాసే ప్యాడ్ లను కలెక్టర్ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు బుధవారం సాయంత్రం జిల్లాలోని 125 ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి ప్రత్యేక క్లాసుల నిర్వహణ, సాయంత్రం విద్యార్థులకు అందిస్తున్న స్నాక్స్ ను పరిశీలించి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచేలా ప్రోత్సహించడం జరిగిందన్నారు. పదవ తరగతి విద్యార్థులకు బోర్డు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి విద్యార్థి పై దృష్టి సారించి వారు ఉన్నత మార్కులు సాధించే దిశగా సన్నాహాలు చేయాలని ఇప్పటికే పాఠశాల యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంఈఓ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# భారతీయులపై డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వ దుశ్చర్యలను ఖండించండి!

**పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటీ పృధ్వి, ఉపాధ్యక్షులు బి. నర్సింహారావు**

**ట్రంపు చర్యలను, మోడీ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలతో పి.డి.ఎస్.యు. నిరసన**

**కేయూ క్యాంపస్: (జై భీమ్ న్యూస్)**



అమెరికాలో భారతీయులను అక్రమ వలసదారులంటూ దోపిడి దారులుగా,దొంగలుగా చిత్రీకరించి, అక్రమంగా బందించి, దేశం సరిహద్దులు దాటిస్తున్న అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ దుర్మార్గ పూరిత దుశ్చర్యలను ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు, మేధావులు అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నర్సింహరావులు కోరారు. బుధవారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో అమెరికాలో భారతీయుల పట్ల డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వ దుశ్చర్యలను, భారతీయులకు అవమానం జరిగినా స్పందించకుండా నోరు మెదపని మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ విద్యార్థులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు న్.ఈ సందర్భంగా కాంపాటి పృధ్వి,బి.నరసింహరావులు మాట్లాడుతూ అమెరికా లాంటి అగ్ర రాజ్యాలు నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాలు పేద దేశాలపై బలవంతంగా రుద్దడం వలన వివిధ దేశాలలో వలసలు పెరిగాయని, ఇలాంటి వలసలతోనే ప్రపంచ ఆర్థిక శక్తిగా అగ్రరాజ్యంగా ఎదిగిన అమెరికా నేడు కుటిల ప్రయోజనాల కోసం వివిధ దేశాల పౌరులను, భారతీయులను అక్రమ వలసదారులంటూ మెడబట్టి గెంటివేయడం హేయమైన చర్య అని అన్నారు.విద్యా, ప్రయివేటు ఉద్యోగ, ఉపాధి, అవకాశాలకై అమెరికా వెళ్ళిన వివిధ దేశాల పౌరుల జీవితాలు, వారి కుటుంబాలు తలకాయలేని ట్రంప్ చర్యల వలన నేడు ప్రశ్నార్థకంగా మారాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా ప్రభుత్వానికి ఏమాత్రం నీతీ, నిజాయితీ ఉన్న ప్రపంచంలోని వివిధ దేశాలతో చేసుకున్న ఒప్పందాలను, వ్యాపార లావదేవీలను తక్షణమే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం డోనాల్డ్ ట్రంప్ పట్ల గుడ్డి విశ్వాసాన్ని విడనాడి, భారతీయ విద్యార్థులపై ట్రంప్ సాగిస్తున్న దుశ్చర్యలను ఖండించి, భారతీయులకు ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా రక్షణ చర్యలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి.డి.యస్.యు. రాష్ట్ర నాయకులు కావ్య,పి. అనూష, కె.యు. కన్వీనర్ బాలు, నాయకులు శ్రీజ,సాధన, భానుప్రియ, హర్షిత, చందన, అంజు, కుమార్, ఉమేష్, గణేష్, వంశీ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవు

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్**

**హనుమకొండ: (జై భీమ్ న్యూస్)**



వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అక్రమ ఇసుక రవాణా ను నియత్రించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇందులో భాగంగానే పోలీస్ కమిషనర్ కమిషనరేట్ పరిధిలో ఇసుక తరలించే వాగులను ఆకస్మికంగా సందర్శిస్తున్నారు. ఇందులో భాగంగానే పోలీస్ కమిషనర్ బుధవారం కమలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబాల నేరెళ్ళ వాగును సందర్శించి ప్రధానంగా రవాణాదారులు ఇసుకను అక్రమంగా తరలించే మార్గాలపై పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ ను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా అక్రమంగా ఇసుక తరలించే వారి సమాచారాన్ని అందుబాటులో వుంచుకోవడంతో పాటు వారి కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని సీపీ అధికారులకు సూచించారు.

**చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన సీపీ..**

అక్రమ ఇసుక రవాణా కట్టడికై తీసుకుంటున్న చర్యల్లో భాగంగా కమలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబాల శివారు ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఇసుక చెక్ పోస్ట్ ను వరంగల్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా కమిషనర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా సిపి ముందుగా తనిఖీ నిర్వహిస్తున్న తీరును సంబంధిత చెక్ పోస్ట్ సిబ్బందిని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. తనిఖీలు జరిపే సమయంలో సిబ్బంది తప్పనిసరిగా తనిఖీ చేసిన వాహన వివరాలను నమోదు చేసుకోవాలని, ఇసుక తరలించే వాహానాలకు అనుమతి పత్రాలు ఉన్నాయో కూడా తప్పనిసరిగా పరిశీలించాలని. నిరంతరం ఇసుక రవాణా వాహానాలపై నిఘా పెట్టాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

# సైబర్ క్రైమ్ బాధితులకు అండగా నిలవడం అభినందనీయం

**హెచ్ ఎఫ్ సి వి ఫౌండషన్ తృతీయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**

**సంస్థ సేవలను కొనియాడిన ఏసిపి హన్మంత్ రావు**

**ఎల్లవేళలా సైబర్ క్రైమ్ బాధితులకు అండగా ఉంటాం**

**హెచ్ ఎఫ్ సి వి ఫౌండషన్ స్థాపకుడు పులి అరవింద్ కుమార్**

**కూకట్ పల్లి ఫిబ్రవరి19 (జై భీమ్ న్యూస్)**



హెచ్ ఎఫ్ సి వి ఫౌండషన్ సైబర్ క్రైమ్ బాధితులకు అండగా నిలవడం అభినందనీయమని శేరిలింగం పల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. బుధవారం నియోజకర్గం పరిధిలోని కేపీ హెచ్ బి బస్టాప్ సమీపంలోని పి ఎన్ ఆర్ ఎంపైర్ లో జరిగిన హెల్ప్ ఫర్ సైబర్ విక్టిమ్స్ ఫౌండేషన్ తృతీయ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హెచ్ ఎఫ్ సి వి ఫౌండషన్ ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వివిధ రకాలుగా సైబర్ క్రైమ్ నేరాలకి గురయిన బాధితుల సమస్యలను పరిష్కరించడం, ఎందరో జీవితాలకు భరోసాని, ధైర్యాన్ని ఇవ్వడం హెచ్ ఎఫ్ సి వి ఫౌండషన్ కి, స్థాపకుడు పులి అరవింద్ కుమార్ కె చెందిందిన్నారు. బాలానగర్ జోన్ ఏసిపి హన్మంత్ రావు మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా సైబర్ క్రైమ్ బాధితులకు సేవలందించడం అభినందనీయమని కొనియాడారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హెచ్ ఎఫ్ సి వి ఫౌండషన్ స్థాపకుడు పులి అరవింద్ కుమార్ మాట్లాడుతూ 2022 ఫిబ్రవరి 19న ప్రారంభమయిన తమ సంస్థ మూడవ వార్షికోవత్సవం చేసుకోవడం ఆనందంగా ఉందని, సంస్థ ఎల్లవేళలా సైబర్ క్రైమ్ బాధితులకు అండగా నిలుస్తుందని, తమ సేవలు మునుముందు ఇలాగే కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగద్గిరి గుట్ట సీఐ నర్సింహా, జీడిమెట్ల సీఐ మల్లేష్, ఎస్ ఐ లు శంకర్, రవి కిరణ్, అబ్దుల్, అడ్వకేట్ శ్వేత, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాగ్‌రాజ్ నది నీరు స్నానానికి పనికిరాదు: కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నివేదిక

**జై భీమ్ న్యూస్ డెస్క్ :**

సాధారణంగా మనుషులు, జంతువుల మలంలో ఎక్కువగా కనిపించే కోలిఫాం బ్యాక్టీరియా కారణంగా ప్రయాగ్‌రాజ్ నది నీరు స్నానానికి పనికిరాదని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) తెలిపింది. జనవరి 12, 13 తేదీల్లో సీపీసీబీ గంగా నది నుంచి నీటి నమూనాలను సేకరించి పరీక్షించింది. ఇది సోమవారం (ఫిబ్రవరి 17) తన నివేదికను నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్ జి టి)కి సమర్పించింది. ప్రయాగ్‌రాజ్‌లోని గంగా మరియు యమునా నదులలో అంతర్గత మురుగు నీటిని విడుదల చేయకుండా నిరోధించే చర్యలను నేషనల్ గ్రీన్ జస్టిస్ బోర్డ్ (ఎన్‌జిటి) చైర్మన్ ప్రకాష్ శ్రీవాత్సవ నేతృత్వంలోని కమిటీ సమీక్షించింది. ఫిబ్రవరి 3 నాటి తన నివేదికలో నీటి నాణ్యతను నిర్వహించడం లేదని సీపీసీబీ పేర్కొన్నట్లు కమిటీ పేర్కొంది. తనిఖీ చేసిన ప్రదేశాలన్నీ కోలిఫాం బ్యాక్టీరియాతో కలుషితం కావడంతో నదీ జలాలు స్నానానికి అనుకూలం కాదని సీపీసీబీ నివేదిక పేర్కొంది. మహాకుంభమేళా సందర్భంగా పుణ్యస్నాన దినాలు సహా పెద్ద సంఖ్యలో ప్రజలు నదిలో స్నానాలు చేశారని, దీంతో నీటిలో ఫేకల్ కోలిఫాం బ్యాక్టీరియా పెరిగిందని నివేదిక పేర్కొంది. ప్రయాగ్‌రాజ్‌లో నీటి నాణ్యతను మెరుగుపరచడానికి 'యాక్షన్ టేకెన్ రిపోర్ట్' (ఎ టి ఆర్) సమర్పించడంలో విఫలమైనందుకు విచారణకు హాజరు కావాల్సిందిగా ఉత్తరప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (యు పి పి సి బి) అధికారులకు ఎన్ జి టీ సమన్లు జారీ చేసింది. డిసెంబర్ 24, 2024న నీటి నమూనాలను తీసుకుని, ఫలితాలను తమ వెబ్‌సైట్లలో ప్రదర్శించి, జనవరి 31 మరియు ఫిబ్రవరి 28న ఎన్‌జిటి రిజిస్ట్రార్ జనరల్‌కు నివేదికను పంపాలని ఎన్‌జిటి బెంచ్ సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (సిపిసిబి) మరియు యుపిపిసిబి రెండింటినీ ఆదేశించింది. "చర్యలు తీసుకున్న సమగ్ర నివేదికను సమర్పించాలని ట్రిబ్యునల్ ఆదేశాలను యుపిపిసిబి పాటించలేదు" అని ప్రెసిడెంట్ జస్టిస్ ప్రకాష్ శ్రీవాస్తవ, జ్యుడీషియల్ సభ్యుడు జస్టిస్ సుధీర్ అగర్వాల్ మరియు ఎక్స్‌పర్ట్ మెంబర్ ఎ సెంథిల్ వెల్‌లతో కూడిన ఎన్‌జిటి ప్రిన్సిపల్ బెంచ్ పేర్కొంది. "యుపిపిసిబి సభ్య కార్యదర్శి మరియు ప్రయాగ్‌రాజ్ వద్ద గంగా నదిలో నీటి నాణ్యతను నిర్వహించడానికి బాధ్యత వహించే రాష్ట్ర అథారిటీ ఫిబ్రవరి 19 న తదుపరి విచారణకు హాజరు కావాలని ఆదేశించింది" అని ఎన్‌జిటి ప్రిన్సిపల్ బెంచ్ ఆర్డర్‌లో పేర్కొంది. గతంలో సూచించిన విధంగా తీసుకున్న చర్యలపై వివరణాత్మక నివేదికను సమర్పించడంలో యు పి పి సి బి వైఫల్యాన్ని ఎన్ జి టి కమిటీ గుర్తించింది. నివేదికకు బదులుగా, నీటి పరీక్ష ఫలితాలతో కూడిన లేఖను సమర్పించినట్లు ఎన్‌జిటి ప్యానెల్ తెలిపింది. సి పి సి బి నివేదిక ప్రకారం, జనవరి 12, 13, 15, 19, 20 మరియు 24 తేదీల్లో గంగా మరియు యమునలోని వివిధ ప్రాంతాల నుండి నీటి నమూనాలను సేకరించారు. జియోసింథటిక్ డీవాటరింగ్ ట్యూబ్‌లలో సమ్మతి లేకపోవడాన్ని దాని నివేదిక హైలైట్ చేసింది. ప్రధాన డ్రెయిన్ల ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో పాయింట్ల వద్ద ఫ్లో మీటర్లు లేకపోవడాన్ని కూడా నివేదిక వివరించింది. ప్రయాగ్‌రాజ్‌లో 340 ఎం ఎల్ డి మొత్తం ప్రాసెసింగ్ సామర్థ్యంతో 10 ఆపరేషనల్ ఎస్ టి పి లు ఉన్నాయని నివేదిక పేర్కొంది. ఏడు ఎస్టీపీలు శుద్ధి చేసిన వ్యర్థ జలాలను గంగానదిలోకి, మూడు యమునాలోకి వదులుతున్నారు. మహా కుంభమేళా సందర్భంగా నదీ జలాలు స్నానానికి అనుకూలంగా లేవని నివేదికలు రాకముందే లక్షలాది మంది ప్రజలు పుణ్యస్నానాలు ఆచరించారు. కలుషిత నీటి వల్ల చర్మవ్యాధులు వచ్చే అవకాశం ఉందని నిపుణులను ఉటంకిస్తూ నివేదికలు పేర్కొన్నాయి.



## పీవీ విజ్ఞాన కేంద్రం పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయండి

**జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు విజ్ఞాన కేంద్రం పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పీవీ నరసింహారావు విజ్ఞాన కేంద్రం పనులను కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. పీవీ విజ్ఞాన కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఆడిటోరియం, మ్యూజియం, గ్రీనరీ, పెయింటింగ్, హైమాస్ట్ లైట్ల ఏర్పాటు, ఆర్ట్ గ్యాలరీలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అధికారులతో మాట్లాడుతూ పీవీ విజ్ఞాన కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. విజ్ఞాన కేంద్రం ఆవరణలో అధికారులు స్థానికులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మొక్కను నాటారు. ఈ సందర్భంగా డిఆర్డీఓ శ్రీను, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస రావు, జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, స్థానిక తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, డిఈ ధనరాజ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నేర రహిత సమాజమే మన అంతిమ ధ్యేయం

**నేర శాతం తగ్గింపుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలి**
**సమర్థవంతమైన పోలీసు వ్యవస్థలో పని చేస్తున్నం, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలి**
**ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్**

**మహబూబాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ మహబూబాబాద్ జిల్లా పరిధిలోని పోలీస్ అధికారులతో మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంబంధిత పోలీస్ స్టేషన్ వారీగా నేర నియంత్రణ, కేసుల విచారణ తీరు, శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న ప్రత్యేక చర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో వారికి ఎదురవుతున్న సమస్యలను కూలంకషంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి పలు విలువైన సూచనలు ఇచ్చారు. అనంతరం ఉత్తమప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రోత్సహకాలు అందజేసారు.

## గుంటూరులో జిబిఎస్‌తో మరొకరు మృతి

**గుంటూరు,ఫిబ్రవరి19(జై భీమ్ న్యూస్):**

గులియన్ బారీ సిండ్రోమ్ జీబీఎస్‌తో బాధపడుతూ గుంటూరు సర్వజన ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న మరొకరు బుధవారం మృతి చెందారు. జీబీఎస్ లక్షణాలతో ఈనెల 2న ఆసుపత్రిలో చేరిన షేక్ గౌహర్ జాన్ బుధవారం మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఇటీవల ప్రకాశం జిల్లాకు చెందిన కమలమ్మ ఇదే వ్యాధితో మృతి చెందిన విషయం తెలిసిందే. ప్రస్తుతం రాష్ట్రంలో ఈ వ్యాధి బారినపడి ఆసుపత్రుల్లో చేరుతున్న రోగుల సంఖ్య పెరుగుతుండడంతో కలకలం రేగుతోంది. జీబీఎస్‌తో మరి కొందరు బాధితులు గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు.

## సీనియర్ లాయర్ రాజమొగిలికి సతీవియోగం

**నివాళులర్పించిన పలువురు దళిత నాయకులు**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హాసన్ పర్తి మండలం మడిపల్లి గ్రామానికి చెందిన దళిత ముద్దుబిడ్డ సీనియర్ అడ్వకేట్ కాందారి రాజమొగిలి సతీమణి కాందారి కరుణాదేవి ఈ నెల 19న కాజీపేట వారి నివాసంలో మరణించారు. ఈ సందర్భంగా కరుణదేవి మృతికి సంతాపంతో ప్రగాఢ సానుభూతిని తెలిపి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టీ వెల్ ఫర్ అసోసియేషన్ అధ్యక్షులు విద్యాసాగర్ కాందారి. అనంతరం మాల మహానాడు నాయకులు హన్మకొండ జిల్లా అధ్యక్షులు దావ రవి, నాయకు పనికల శ్రీనివాస్, పోతరాజు ప్రభాకర్, కాందారి సారయ్య, రమేష్, బాలకిషన్ మాజీ ఎంపీటీసీ, వరుణ్ సందేశ్, బండి రజినీ, కాందారి కిరణ్ కుమార్ ఎస్.సి.సి.ఎల్, కాందారి గౌరయ్య(రఘు), అనిల్ కాందారి, జెట్టి రాజేందర్, జెట్టి యుగేందర్ లు నివాళులర్పించారు.

## కరుణా దేవి మృతికి సంతాపం తెలిపిన జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

వరంగల్ ఉమ్మడి వరంగల్ జిల్లాలో దళిత జాతి ముద్దు బిడ్డ ప్రముఖ సీనియర్ అడ్వకేట్ కాందారి రాజమోగిలి సతీమణి కాందారి కరుణా దేవి బుధవారం రోజున మరణించారని తెలిసి వారి మృతిపట్ల ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత జాతి ఆణిముత్యం లాయర్ రాజమొగిలి అందరికీ ఆదర్శప్రాయుడని, అనునిత్యం ప్రజలకు అండగా ఉంటూ న్యాయం కోసం అహర్నిశలు పాటుపడుతారని, వారి. సతీమణి మరణం వారికి తీరని లోటని సానుభూతిని తెలిపారు.

## తెలుగు విభాగ అధిపతిగా డాక్టర్ మామిడి లింగయ్య

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ తెలుగు విభాగ అధిపతిగా డాక్టర్ మామిడి లింగయ్య ను తిరిగి ఉత్తర్వులు వచ్చే వరకు నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారీచేసారు, ఆచార్య ఎటురి జ్యోతి అకాల మరణంతో ఈ ఖాళి ఏర్పడింది, డాక్టర్ లింగయ్య విశ్వవిద్యయలయం లో పార్ట్ టైం అధ్యాపకులు గా 2004 వ సంవత్సరంలో ప్రవేశించారు, 2013వ సంవత్సరంలో ఒప్పంద అధ్యాపకులు గా పదోన్నతి పొందారు, డాక్టర్ లింగయ్య "హరివిల్లు" అనే పుస్తకాన్ని, 32 కు పైగా వ్యాసాలు ప్రచురించారు, 19 జాతీయ సదస్సుల లో, 12 అంతర్జాతీయ సదస్సుల లలో పత్రాలు సమర్పించారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ లింగయ్యను అబినందించారు.



## రెండో రోజు ఉత్సాహంగా బహరితంగా సాగిన అడ్వెంచర్ యాక్టివిటీస్



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఈనెల 18 నుండి 21వ తేదీ వరకు ఫోర్ట్ వరంగల్ లోని ఏకశిలా పార్కులో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలకు చెందిన విద్యార్థినులకు అందిస్తున్న సాహస కార్యకలాపాలు (అడ్వెంచర్ యాక్టివిటీస్) రెండో రోజు బుధవారం ఉత్సాహంగా కొనసాగాయి. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లాలోని 9 కేజీబీవీ పాఠశాలలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థినులకు అడ్వెంచర్ యాక్టివిటీస్ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నిర్వహించిన సాహస కార్యకలాపాలలో శాయంపేట, ఆత్మకూరు కేజీబీవీలకు చెందిన విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వెంచర్ యాక్టివిటీస్ ట్రైనర్ అన్విత, జిసిడిఓ సునీత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కేజీబీవీలోని మౌలిక వసతులను పరిశీలించిన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

శాయంపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, తాగునీటి సౌకర్యం, వంటగది, స్టోర్ రూమ్, తదితర మౌలిక వసతులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినులకు వండిన భోజనం, కూరలను అదనపు కలెక్టర్ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడి పాఠశాలలోని వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయులు, వంట నిర్వాహకులతో మాట్లాడుతూ విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యత ప్రమాణాలతో కూడిన భోజనాన్ని అందించాలన్నారు. ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థినులతో కలిసి అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ నారాయణ, శాయంపేట తహసీల్దార్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## లింగమతుల జాతరలో మంత్రి కోమటిరెడ్డి పూజలు

**సూర్యాపేట,ఫిబ్రవరి19(జై భీమ్ న్యూస్):**

దురాజ్ పల్లిలో జరుగుతున్న లింగమంతుల జాతరలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలిపారు. తమ ప్రభుత్వం సెక్యూలర్ విధానాన్ని పాటిస్తుందని, అన్ని మతాలను గౌరవిస్తుందని పేర్కొన్నారు. మాది సెక్యూలర్ ప్రభుత్వమని, మాకు అన్ని పండుగలు సమానమేనని అన్నారు. ప్రజలందరికీ సమాన న్యాయం అందించడమే మా ధ్యేయం అని తెలిపారు. బీజేపీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేసిన ఆయన, ఓట్ల కోసం దేశాన్ని విడగొట్టే పార్టీ బీజేపీ.. వాళ్లకు మా గురించి మాట్లాడే అర్హత లేదని వ్యాఖ్యానించారు. అలాగే, తెలంగాణలో కాంగ్రెస్ పాలన మరింత బలోపేతం అవుతుందని, వచ్చే 20 ఏళ్ల పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే బీసీనీ సీఎం చేస్తామని చెప్పిన బీజేపీ, ఓ బీసీ నేత పార్టీ అధ్యక్షుడిగా ఉన్నా అతన్ని పక్కన పెట్టిందని చెప్పుకొచ్చారు. వాళ్ల నిజస్వరూపాన్ని ప్రజలు గమనిస్తున్నారని కోమటిరెడ్డి విమర్శించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# రాజీ మార్గమే రాజమార్గం..

**జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి**

**జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ వి.బి. నిర్మలా గీతాంబ**




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్- మార్చి 8 శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించతలపెట్టామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వరంగల్ వి.బినిర్మలా గీతాంబ తెలియజేశారు. ఈ సందర్భంగా న్యాయ సేవా సదనం బిల్డింగ్ లో రెండు వేర్వేరు సమావేశాలను నిర్వహించడం జరిగింది. మొదటగా ఇన్సూరెన్స్ సంబంధ, చిట్ ఫండ్ కంపెనీ మరియు బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆ తర్వాత పోలీసు ఉన్నతాధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గం అని తెలిపారు. మార్చి 8 శనివారం రోజున నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగు క్రిమినల్, సివిల్, వివాహ, కుటుంబ తగాదా కేసులు, మోటార్ వెహికల్ యాక్ట్, బ్యాంకు, చిట్ ఫండ్, ఎక్సైజ్ కేసులు, ఎలక్ట్రిసిటీ సంబంధ కేసులను మరియు రాజీ పడదగు ఇతర కేసులు పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కనుక ఇన్సూరెన్స్ బ్యాంకు, చిట్ ఫండ్ అధికారులు కోర్టులలో పెండింగ్ లలో ఉన్న తమ తమ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించుకొని లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు. కోర్టులలో లేని కేసులను ప్రీ- లిటిగేషన్ ద్వారా న్యాయసేవాధికార సంస్థలో పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రి- లిటిగేషన్ కేసుల విషయాలలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిని సంప్రదించాలని తెలిపారు. ఇన్సూరెన్స్, బ్యాంక్ మరియు చిట్ ఫండ్ కేసుల పరిష్కారం కొరకు ఏవైనా సలహాలు, సూచనలు అవసరమైనట్లయితే న్యాయసేవాధికార సంస్థ ను నేరుగా సంప్రదించి ఉచిత సలహాలు పొందవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ పట్ల వారి వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, ఎక్కువ కేసులు పరిష్కరించబడుటకు పోలీసు ఉన్నతాధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు, న్యాయవాదులు, చిట్ ఫండ్, బ్యాంకు ఇన్సూరెన్స్ అధికారులు సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించుకోవాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో అధిక కేసుల పరిష్కారానికి ఈ నెల 17 నుండి ప్రి-లోక్ అదాలత్ ను న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ ఆధ్వర్యంలో ప్రారంభించామని తెలిపారు. ఈ ప్రి-లోక్ అదాలత్ కక్షిదారుల కేసును ఇరుపక్షాల అంగీకారంతో రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడానికి సులభతరం అవుతుందని భావిస్తున్నాము. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయికుమార్, వరంగల్ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, పోలీస్ ఉన్నతాధికారులు షేక్ సలీమా, రవీందర్ ఇతర పోలీసు అధికారులు, ఎక్సైజ్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు, బ్యాంకు, ఇన్సూరెన్స్, చిట్ ఫండ్ అధికారులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.





# యూత్ కాంగ్రెస్ లో సమర్థవంతంగా పనిచేస్తే ఉజ్వల భవిష్యత్తు

**జాతీయస్థాయి నాయకులంతా యూత్ కాంగ్రెస్ నుండి వచ్చినవారే**

**నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్**




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఆత్మకూర్ కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ చాలా కీలకమని... ఎవరైతే క్రియాశీలకంగా, సమర్థవంతంగా యూత్ కాంగ్రెస్ లో చురుగ్గా పనిచేస్తారో వారికి కాంగ్రెస్ పార్టీలో రాజకీయంగా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఏఐసిసి, రాష్ట్ర నాయకులు పేర్కొన్నట్టు పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ అన్నారు. 3 రోజుల పాటు మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో జరిగిన యువజన కాంగ్రెస్ శిక్షణ తరగతులలో పాల్గొని సర్టిఫికెట్, బహుమతులు అందుకున్నారు. పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన శిక్షణ శిబిరానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ సెక్రెటరీ వంశీచందర్, జాతీయ అధ్యక్షులు ఉదయ భాను చిబ్, ఇన్చార్జి కృష్ణ అల్లావర్ వంటి ముఖ్యులు ఎందరో వచ్చి యూత్ కాంగ్రెస్ మార్గదర్శకాలను తెలియజేసి మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ లో కష్టపడి పనిచేసిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని.... ఇప్పుడున్న జాతీయ కాంగ్రెస్ రాజకీయాల్లో చాలామంది ప్రముఖులు యూత్ కాంగ్రెస్ లో పనిచేసిన వారేనని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో దేశ భవిష్యత్తు అంతా యువత చేతిలోనే ఉందని అందుకు రాహుల్ గాంధీ ఎంతో శ్రమిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందంటే యువత కృషి ఎంతో ఉందని యువజన కాంగ్రెస్ నాయకులందరూ ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా ఉంటూ సంక్షేమ పథకాలను అర్హులందరికీ చేరేలా చూడాలన్నారు. మరో నాలుగేళ్లలో రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావడం ఖాయమన్నారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అవకాశం కల్పించినందుకుగాను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు.

# బస్టాండ్‌లో చోరీలకు పాల్పడుతున్న కిలాడీ దంపతుల అరెస్ట్

**వివరాలు వెల్లడించిన హన్మకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

రద్దీగా వున్న సమయాల్లో ఒంటరి మహిళలే లక్ష్యంగా చేసుకోని మహిళల మెడల్లో బంగారు అభరణాలు చోరీలకు పాల్పడుతున్న భార్యభర్తలను హనుమకొండ పోలీసులు బుధవారం అరెస్టు చేసారు. ఈ దంపతులను నుండి సుమారు ఏడు లక్షల యాభై వేల రూపాయల విలువగల 80.5 గ్రాముల బంగారు అభరణాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబందించి హనుమకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ వరంగల్ జిల్లా నర్సంపేట మండల కేంద్రంలోని వడ్డెర కాలనీని చెందిన భార్య భర్తలు బొంత జ్యోతి (30), బొంత కిషన్ (37) ఇరువురు రోజు వారి కూలీలుగా పనిచేసేవారు. దీని వలన వారికి వచ్చే అదాయం వారి ఇంటి ఖర్చులకు సరిపోకపోవడంతో పాటు, కొద్ది కాలంగా ఇరువురికి ఆరోగ్య సమస్యలు ఎదురొవ్వడంతో ఖర్చుల నిమిత్తం పరియచస్తుల వద్ద డబ్బును అప్పుగా తీసుకోవడం జరిగింది. తీసుకున్న అప్పును చెల్లించేందుకు వారికి వచ్చే అదాయం సరిపోకపవడంతో అప్పు ఇచ్చిన వారి నుండి ఒత్తిళ్ళు రావడం ఈ ఘరానా దంపతులు సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నారు. ఇందుకోసం ఈ కిలాడీ జంట రద్దీగా వుంటే ఫ్లాట్‌ఫారంపై వున్న బస్సు ఎక్కె ఒంటరి మహిళా ప్రయాణికులే లక్ష్యంగా చేసుకోని చోరీ చేసేందుకు ఈ దంపతులు సిద్దపడ్డారు. చోరీలో భాగంగా ఈ ఘరానా దంపతులు పథకం ప్రకారం భర్త ముందుగా రద్దీగా ప్రయాణీకులు ఎక్కే ద్వారంలో ఎవరు ఎక్కకుండా బస్సు లోపలికి వెళ్ళేందుకు ఇబ్బంది పడుతున్నట్లుగా ద్వారంలో నిలబడి వుండే సమయంలో నిందితురాలు అయిన భార్య మహిళ మహిళల మెడల్లోని బంగారు అభరణాలు చోరీ చేసి అక్కడి తప్పించుకుని పారిపోయేవారు. ఇదే రీతిలో ఈ దంపతులు ప్రస్తుత ఫిబ్రవరి మాసంలో హనుమకొండ బస్టాండ్‌లో మూడు చోరీలకు పాల్పడి బంగారు అభరణాలు చోరీకి పాల్పడ్డారు. చోరీ చేసిన బంగారు ఆభరణాలను వారి ఇంటిలో భద్రపరిచేవారు. ఈ చోరీలపై ఫిర్యాదులు నమోదు చేసుకున్న హన్మకొండ పోలీసులు ప్రత్యేక దర్యాప్తు టీంను ఏర్పాటు చేయడం జరిగింది. పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితులను గుర్తించడం జరిగింది. బుధవారం ఉదయం ఈ కిలాడీ దంపతులు చోరీ సోత్తును హనుమకొండలోని ఎద్కైనా బంగారు దుకాణంలో అమ్మేందుకు చౌరస్తాకు రావడంతో అక్కడే పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు ఈ దంపతులపై అనుమానంతో వారి వద్ద వున్న బ్యాగ్‌ను తనీఖీ చేయగా అందులో బంగారు అభరణాలు గుర్తించిన పోలీసులు వారి అదుపులోకి తీసుకొని విచారించగా నిందితులు పాల్పడిన చోరీలను అంగీకరించారు. ఈ నిందితులను పట్టుకొవడంలో ప్రతిభ కబరిచిన హనుమకొండ ఇన్స్‌స్పెక్టర్ సతీష్, ఆడ్మిన్ ఎస్ఐ అశోక్, డిటెక్టివ్ ఎస్ఐ కిషోర్, హెడ్‌కానిస్టేబుళ్ళు రవూఫ్, నారాయణ, కానిస్టేబుళ్ళు మహేష్,వీరన్న, ఆశోక్, భాస్కర్, మహిపాల్‌ను ఏసిపి అభినందించారు.




# ఎస్సీ హాస్టల్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**నిర్వహణలో నిర్లక్ష్యంపై విచారణ చేసి నివేదిక సమర్పించాలని డిఎస్సిడిఓ కు ఆదేశాలు జారీ..**



**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

చదువుతోనే సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదివినప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. బుధవారం హనుమకొండ రాంనగర్ ప్రభుత్వ ఎస్సీ బాలికల కళాశాల వసతిగృహాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. వసతిగృహాన్ని సాయంత్రం 5 గంటలకు చేరుకొని రాత్రి 8.30 గంటల వరకు విద్యార్థులతో గడిపి వారి మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థులతో హాస్టల్‌లోని వంటగది, వంట చేసే తీరును, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజిస్టర్ లను పరిశీలించి సక్రమంగా నిర్వహించకపోవడం, వాడెన్ 24 గంటలు అందుబాటులో ఉండడం లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ డినిస్సి డిఓ ను విచారణ నిర్వహించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. కుక్ ఆరు గంటలకే రాత్రి భోజనం వండుతుందని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా కుక్ పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహాన్ని రాంనగర్ నుండి వరంగల్కు మార్చాలని విద్యార్థులు కలెక్టర్ ను కోరాగా ఆ దిశగా చర్యలు తీసుకోవాలనల్ని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఈఓను ప్రత్యేక అధికారిగా నియమించి హాస్టల్ లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీర్చి దిద్దాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ రాత్రి భోజనం చేశారు. విద్యార్థులకు ఎక్జామ్ ప్యాడ్ లు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు, అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ వాసుమతి, హాస్టల్ వార్డెన్ హరిత తదితరులు పాల్గొన్నారు



# అబద్ధాలతో జగన్ రాజకీయ డ్రామాలు

**అమరావతి,ఫిబ్రవరి19(జై భీమ్ న్యూస్):** జగన్ మాటలు వింటుంటే ఆయన మానసిక స్థితి బాగాలేదనిపిస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. జగన్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. జగన్ మిర్చియార్డు వద్ద పచ్చి అబద్ధాలు చెప్పారు. ఎవరైనా నవ్వుకుంటున్నారన్న స్పృహ కూడా లేదు. గుంటూరు మిర్చియార్డు ఇప్పుడు కొత్తగా రాలేదు.. గతంలోనూ ఉంది. జగన్ సొంత మీడియాలో అబద్ధాలు ప్రచారం చేయిస్తున్నారని మండిపడ్డారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని.. ఓడిపోతే అందుకు కారణాలు సమీక్షించుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 150 సీట్లతో అధికారంలోకి వచ్చిన వ్యక్తి.. ఐదేళ్లు ప్యాలెస్‌లకే పరిమితం అయ్యారని విమర్శించారు. ప్రతిపక్షాలు, మీడియా ఎంత ఘోషించినా ఐదేళ్లూ ప్యాలెస్‌లు వీడలేదన్నారు. ఇలాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉండొద్దనే ఈ ఎన్నికల్లో ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారన్నారు. అధికారంలో ఉన్నా..విపక్షంలో ఉన్నా.. నిరంతరం ప్రజల కోసం పనిచేసేవాడే నిజమైన నాయకుడని చెప్పారు. రాష్ట్రంలో 11 జిల్లాల్లో మిర్చి పంట పండుతోంది. ధర రూ.13వేలకు పడిపోయిందని జగన్ అంటున్నారు. గత పదేళ్లలో మిర్చి ధరలు పరిశీలిస్తే.. అత్యధికంగా రూ.13వేలు ధర ఉంది. రెండేళ్లు మాత్రమే మిర్చి రైతులకు రూ.20వేలు ధర పలికింది. మిర్చి రైతులకు ఇబ్బందులున్న మాట వాస్తవం.. సాగు ఖర్చులు పెరిగాయి. పని లేకపోవడంతోనే జగన్ అనవసర విమర్శలు చేస్తున్నారు. ఐదేళ్లూ నాటకాలాడి ఇప్పుడేమో ప్రేమ ఒలకబోస్తున్నారు. జగన్ పాలనలో వ్యవసాయశాఖను పట్టించుకున్న పాపానపోలేదని విమర్శించారు. ఆదాయం తెచ్చే శాఖలకు జగన్ తాళం వేసి బిగించారు. ఇప్పుడు ఆయన వాటి గురించి మాట్లాడుతున్నారు. ఐదేళ్ల పాలనలో జగన్ రైతుల కోసం ఒక్క మంచి పని చూడా చేయలేదు. సెంటు భూమికి కూడా భూపరీక్షలు చేయించలేదు. వ్యవసాయశాఖను అటకపై పెట్టారు. వ్యవసాయ యాంత్రీకరణ కోసం ఒక్క పైసా ఖర్చు చేయలేదు. తాను పుట్టిన రాయలసీమ లోనూ డ్రిప్, స్పిం÷-రక్లర్లు ఇవ్వలేదు. జగన్ రైతులకు పెట్టిన రూ.1600 కోట్ల బకాయిలను మేం వచ్చాక చెల్లించాం. టమాటా ధర తగ్గితే మార్కెటింగ్ శాఖ ద్వారా కొనుగోలు చేశాం. ఈ 8 నెలల్లో ఎరువులు బఫర్ స్టాక్ పెట్టాం. ప్రకృతి విపత్తుల సమయంలో జగన్ ఏనాడూ పైసా ఇవ్వలేదు. మేం వెంటనే పరిహారం చెల్లించాం. రైతులకు మేలు చేయాలనేదే కూటమి ప్రభుత్వం ఆలోచన' అని అచ్చెన్నాయుడు అన్నారు.

# అదొక పీడకల అంటూ ఎమోషనల్ కామెంట్స్

2009 లాహోర్ ఉగ్రదాడి పాకిస్తాన్ క్రికెట్‌ను తీవ్రంగా ప్రభావితం చేసింది. ఈ సంఘటన తర్వాత అంతర్జాతీయ జట్లు అక్కడ ఆడేందుకు సంకోచించాయి, దాంతో పాకిస్తాన్ హెూమ్ మ్యాచ్‌లు ఖూజులో నిర్వహించాల్సి వచ్చింది. కానీ, 2019 తర్వాత దశల వారీగా అంతర్జాతీయ క్రికెట్ పాకిస్తాన్‌లో తిరిగి ప్రారంభమైంది. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ విజయవంతంగా నిర్వహించడం ద్వారా, పాకిస్తాన్ భద్రతా ప్రమాణాలను ప్రపంచానికి నిరూపించుకోవాలని ప్రయత్నిస్తోంది. 2025 ఛాంపియన్స్ ట్రోఫీని విజయవంతంగా నిర్వహించేందుకు పాకిస్తాన్ సిద్ధమవుతోంది. 1996లో వన్డే వరల్డ్ కప్‌కు ఆతిథ్యం ఇచ్చిన తర్వాత, పాకిస్తాన్ ఇలాంటి ప్రతిష్టాత్మక ఐసిసి ఈవెంట్‌ను నిర్వహించడం ఇదే మొదటిసారి. అయితే, ఈ టోర్నమెంట్ కేవలం క్రికెట్ పరంగా మాత్రమే కాకుండా, పాకిస్తాన్ క్రికెట్ భద్రతపరంగా ప్రపంచవ్యాప్తంగా విశ్వాసాన్ని పెంచుకోవడానికి కూడా ఒక పెద్ద అవకాశం. ఈ నేపథ్యంలో, 2009లో లాహోర్‌లో జరిగిన శ్రీలంక జట్టుపై ఉగ్రదాడి మరలా చర్చనీయాంశమైంది. అప్పట్లో పాకిస్తాన్‌లోని క్రికెట్ వాతావరణాన్ని పూర్తిగా మార్చేసిన ఆ సంఘటనను తాజాగా పాకిస్తాన్ మాజీ కెప్టెన్ ఇంజమామ్-ఉల్-హక్ మరోసారి గుర్తు చేసుకున్నారు. 2009 మార్చి 3న, లాహోర్‌లో శ్రీలంక జట్టు బస్సుపై 12 మంది తీవ్రవాదులు మెరుపుదాడి జరిపారు. గడాఫీ స్టేడియం సమీపంలోని లిబర్టీ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద జరిగిన ఈ దాడిలో అసాల్ట్ రైఫిళ్లు, గ్రెనేడ్‌లు, రాకెట్ లాంచర్లతో తీవ్రవాదులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘాతుక ఘటనలో ఆరుగురు పోలీసులు, డ్రైవర్ సహా ఎనిమిది మంది మరణించగా, శ్రీలంక ఆటగాళ్లు కుమార సంగక్కర, అజంతా మెండిస్, తిలన్ సమరవీర, తరంగ పరణవితన, సురంగ లక్మల్, తిలిన తుషార గాయపడ్డారు. ఈ దాడి తర్వాత పాకిస్తాన్‌లో అంతర్జాతీయ క్రికెట్ పూర్తిగా ఆగిపోయింది. జట్లు భద్రతా కారణాల వల్ల పాకిస్తాన్ పర్యటనలకు రావడానికి వెనుకాడాయి. దీంతో, పాకిస్తాన్ జట్టు తమ హెూమ్ సిరీస్‌లను యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో ఆడాల్సి వచ్చింది. పాకిస్తాన్ ఛాంపియన్స్ ట్రోఫీకి సిద్ధమవుతుండగా, ఇంజమామ్ ఈ సంఘటనపై తన ఆవేదన వ్యక్తం చేశారు. "2009 ఘటనలు ఇప్పటికీ ఒక చెడ్డ కలలా అనిపిస్తున్నాయి. మాకు 10 సంవత్సరాలు శిక్ష విధించబడింది. మా క్రికెట్ వెనక్కి తగ్గింది" అని ఆయన అన్నారు. "స్టార్స్ మైదానంలో ప్రత్యక్షంగా ఆడుతున్న దృశ్యాలను అభిమానులు చూడడం చాలా గొప్ప విషయం. కానీ 2009 ఘటన తర్వాత, పాకిస్తాన్ క్రికెట్ పూర్తిగా మూగబోయింది. ముఖ్యంగా పాకిస్తాన్-భారత్ మ్యాచ్‌లు అయితే ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులకు ఉత్సాహాన్నిస్తాయి" అని ఇంజమామ్ తెలిపారు. దాదాపు 10 సంవత్సరాల పాటు పాకిస్తాన్‌లో అంతర్జాతీయ క్రికెట్ లేదు. కానీ, 2019 తర్వాత పాకిస్తాన్ దశల వారీగా అంతర్జాతీయ జట్లను ఆతిథ్యం ఇవ్వడం ప్రారంభించింది. శ్రీలంక, వెస్టిండీస్, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్ జట్లు మళ్లీ పాకిస్తాన్‌లో ఆడటానికి వచ్చాయి. ఇప్పుడు, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ ద్వారా పాకిస్తాన్ అంతర్జాతీయ క్రికెట్



వేదికగా తన స్థానాన్ని మరింత బలపరచుకోవాలనుకుంటోంది. ఐసిసి మెగా టోర్నమెంట్ నిర్వహించడం ద్వారా, పాకిస్తాన్ భద్రతా ప్రమాణాలను మరింత మెరుగుపరిచిందనే సంకేతాన్ని ప్రపంచానికి ఇచ్చే అవకాశం ఉంది. ఈ ఛాంపియన్స్ ట్రోఫీ కేవలం పాకిస్తాన్‌కే కాకుండా, అంతర్జాతీయ క్రికెట్ ప్రపంచానికి కూడా కీలకమైనది. గతంలో 1996 వన్డే వరల్డ్ కప్‌కు భారత్, శ్రీలంక, పాకిస్తాన్ కలిసి ఆతిథ్యం ఇచ్చాయి. ఆ తర్వాత 2009 ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ తన హెూమ్ గ్రౌండ్స్‌లో క్రికెట్ కోల్పోయింది.

## 19 రోజులపాటు ఫ్యాన్స్‌కు పండగే..

ఛాంపియన్స్ ట్రోఫీ 8 సంవత్సరాల తర్వాత తిరిగి రాబోతోంది. 8 జట్ల మధ్య జరిగే ఈ టోర్నమెంట్ నేటినుంచి అంటే ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభమవుతుంది. ఈ టోర్నమెంట్ 19 రోజుల పాటు కొనసాగుతుంది. ఇక్కడ ప్రపంచ వ్యాప్తంగా అభిమానులు ఎదురుచూసేది భారత్ వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్ కోసమే అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ మ్యాచ్‌తోపాటు మరో 15 ఉత్కంఠ మ్యాచ్‌లను చూసే అవకాశం ఉంది. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానుంది. ఈ క్రికెట్ టోర్నమెంట్ 8 సంవత్సరాల తర్వాత తిరిగి రాబోతోంది. ఈ టోర్నమెంట్ చివరిసారిగా 2017 లో జరిగింది. ఇంగ్లాండ్ ఆతిథ్యమిచ్చిన ఈ టోర్నమెంట్ టైటిల్‌ను పాకిస్తాన్ గెలుచుకుంది. ఇప్పుడు దాదాపు 8 సంవత్సరాల తర్వాత, ఛాంపియన్స్ ట్రోఫీ పాకిస్తాన్ ఆతిథ్యంలో జరగనుంది. కానీ, ఈసారి ఈ టోర్నమెంట్ హైబ్రిడ్ మోడల్‌లో జరుగుతుంది. నిజానికి, బీసీసీఐ టీం ఇండియాను పాకిస్థాన్‌కు పంపలేదు. ఇటువంటి పరిస్థితిలో టీం ఇండియా తన అన్ని మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడుతుంది. ఇది కాకుండా, మిగిలిన జట్ల మ్యాచ్‌లు పాకిస్తాన్‌లో ఆడనున్నాయి. 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో 8 జట్లు ఆడతాయి. వీటిలో భారతదేశం, పాకిస్తాన్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్ జట్లు ఉన్నాయి. ఈ 8 జట్లను 2 గ్రూపులుగా విభజించారు. గ్రూప్ ఎలో భారతదేశం, పాకిస్తాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ జట్లు ఉన్నాయి. కాగా, గ్రూప్ బిలో ఆఫ్ఘనిస్తాన్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా జట్లు ఉన్నాయి. గ్రూప్ దశలో అన్ని జట్లు తమ గ్రూప్‌లోని జట్లతో ఒకసారి తలపడతాయి. ఆ తర్వాత రెండు గ్రూపుల నుంచి తలో 2 జట్లు సెమీ-ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ సమయంలో, మొత్తం 4 స్టేడియాలలో మ్యాచ్‌లు జరుగుతాయి. ఇందులో పాకిస్తాన్ నుంచి 3 స్టేడియంలు, దుబాయ్ నుంచి 1 స్టేడియాన్ని ఎంపిక చేశారు. పాకిస్తాన్‌లో, కరాచీలోని నేషనల్ స్టేడియం, లాహోర్‌లోని గడాఫీ స్టేడియం, రావల్పిండిలోని రావల్పిండి క్రికెట్ స్టేడియంలో మ్యాచ్‌లు జరుగుతాయి. దుబాయ్‌లో, టీం ఇండియా తన అన్ని మ్యాచ్‌లను దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఆడుతుంది. ఈ టోర్నమెంట్‌లో అన్ని మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రారంభమవుతాయి. టాస్ మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుంది.



## దుబాయ్‌లో రో'హిట్' బీభత్సం..

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్‌లో టీం ఇండియా ఫిబ్రవరి 20న తన తొలి మ్యాచ్ ఆడనుంది. అయితే, టీం ఇండియా ప్రతి మ్యాచ్ దుబాయ్‌లో జరుగుతుంది. అంతకు ముందు రోహిత్ శర్మ అభిమానులకు ఓ గుడ్ న్యూస్ వచ్చింది. ఈ న్యూస్ వింటే కచ్చితంగా రోహిత్ అభిమానులు ఎగిరి గంతేస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు. క్రికెట్ ప్రపంచంలో రోహిత్ శర్మ హిట్ మ్యాన్‌గా పేరుగాంచాడు. ప్రతి ఫార్మాట్‌లో సిక్సర్లు కొట్టడంలో అతనికి పేరుంది. మైదానం ఏదైనా, బౌలర్ ఎవరైనా సరే, రోహిత్‌కు పట్టింపు లేదు. చెత్త బంతిని చూసిన వెంటనే, అతను దానిని బౌండరీ లైన్ దాటిస్తాడు. ఇప్పుడు రోహిత్ శర్మ ఛాంపియన్స్ ట్రోఫీలో కనిపిస్తున్నాడు. కానీ, అక్కడ భారత కెప్టెన్ హిట్‌మ్యాన్‌గా కాకుండా దుబాయ్ డాన్‌గా మైదానంలోకి ప్రవేశించేందుకు సిద్ధంగా ఉన్నాడు. ఇప్పుడు హిట్‌మ్యాన్‌ను దుబాయ్ డాన్ అని ఎందుకు పిలుస్తారోనని ఆలోచిస్తున్నారా? రోహిత్ శర్మను దుబాయ్ డాన్ అని పిలవడానికి అతిపెద్ద కారణం అతని బలమైన ఆటతీరు. దుబాయ్ మైదానంలో రోహిత్ శర్మ ఆధిపత్యం చెలాయిస్తున్నాడు. రోహిత్ బ్యాట్ దుబాయ్‌లో చాలా బాగా పనిచేస్తుంది. రోహిత్ గణాంకాలను చూస్తే ఆశ్చర్యపోతారు. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో రోహిత్ శర్మ 105.66 సగటుతో 317 పరుగులు చేశాడు. ఈ మైదానంలో అతని బ్యాట్ 25 ఫోర్లు, 13 సిక్సర్లు కొట్టింది. రోహిత్ స్ట్రైక్ రేట్ కూడా 90 కంటే ఎక్కువ. అతను దుబాయ్‌లో ఒక సెంచరీ, రెండు అర్ధ సెంచరీలు సాధించాడు. దుబాయ్ పిచ్‌పై రోహిత్ గత 4 ఇన్నింగ్స్‌లలో 3 ఇన్నింగ్స్‌లలో యాభైకి పైగా సగటుతో పరుగులు చేశాడు. గొప్ప విషయం ఏమిటంటే ఈ ఆటగాడు ఆసియా కప్‌లోనే పాకిస్థాన్‌పై 111 పరుగుల అజేయ ఇన్నింగ్స్ ఆడాడు. రోహిత్ తన ఇన్నింగ్స్‌లో 4 సిక్సర్లు, 7 ఫోర్లు కొట్టాడు. ఈ మ్యాచ్‌లో టీం ఇండియా 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. రోహిత్‌తో పాటు శిఖర్ ధావన్ కూడా సెంచరీ సాధించాడు. దుబాయ్ పిచ్‌పై రోహిత్ బ్యాట్ పరుగుల వర్షం కురిపిస్తుందని స్పష్టంగా తెలుస్తుంది. ఛాంపియన్స్ ట్రోఫీలో ప్రత్యర్థి బౌలర్లకు ఇది అస్సలు శుభవార్త కాదు.



## నలుగురు ఆల్‌రౌండర్లతో టీమిండియా..



9వ ఛాంపియన్స్ ట్రోఫీ పాకిస్తాన్ వేదికగా 19నుంచి ప్రారంభం కానుంది. పాకిస్తాన్‌లోని కరాచీ, లాహెూర్, రావల్పిండి వేదికలుగా మ్యాచ్‌లు జరగనుండగా.. భారత్ ఆడే మ్యాచ్‌లన్నీ దుబారు వేదికగా జరగనున్నాయి. ఐసిసి టాప్-8 జట్ల మధ్య జరిగే ఈ సంగ్రామంలో టీమిండియా ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. గత ఏడాది వెస్టిండీస్-అమెరికా వేదికగా జరిగిన టి20 ప్రపంచకప్‌ను చేజిక్కించుకున్న టీమిండియా.. ఈ ఛాంపియన్స్ ట్రోఫీలోనూ అదే ఉత్సాహంగా బరిలోకి దిగుతోంది. గత టి20 ప్రపంచకప్ తర్వాత కోచ్ రాహుల్ ద్రావిడ్‌కి తోడు ఆ ఫార్మాట్ నుంచి కోహ్లి, రోహిత్ వైదొలిగారు. అనంతరం గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించాడు. సుదీర్ఘకాలంగా వన్డేల్లో కొనసాగుతున్న కోహ్లి, రోహిత్‌లకు ఇదే చివరి ఛాంపియన్స్ కానున్న దృష్ట్యా టైటిల్ సాధిస్తే ఈ ఫార్మాట్‌కు గుడ్‌బై చెబుతారని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. ఇక గౌతమ్ గంభీర్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత భారతజట్టు ఒక్క ఐసిసి ట్రోఫీని ముద్దాడలేదు. ఐసిసి టాప్-8 ర్యాంక్ జట్ల మధ్య జరిగే ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడే జట్లను రెండు గ్రూప్‌లుగా విభజించారు. గ్రూప్-ఎలో భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్%ాా% గ్రూప్-బిలో ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్ జట్లు ఉన్నాయి. గ్రూప్‌లో ప్రతి జట్టు మిగిలిన జట్లతో ఒక్కో మ్యాచ్‌లో తలపడిన తర్వాత టాప్-2లో ఉన్న రెండు జట్లు మాత్రమే సెమీస్‌కు చేరనున్న దృష్ట్యా ప్రతి మ్యాచ్ కీలకం కానుంది.

## అతను లేకపోవడం లోటే..



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ బుధవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్‌లో భారత్ తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో తలపడనుంది. అయితే ఈ టోర్నమెంట్‌లో భారత పేస్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా అందుబాటు లేకపోవడం జట్టుకు తీరని లోటే అని శిఖర్ ధవన్ అభిప్రాయపడ్డారు. గాయం కారణంగా బుమ్రా ఈ టోర్నమెంట్‌కి దూరమైన విషయం తెలిసిందే. అయితే బుమ్రా జట్టులో లేకపోయినా.. భారత్ జట్టు పటిష్టంగానే ఉందని.. ఈసారి ఫేవరేట్ అని ధవన్ పేర్కొన్నారు. 'బుమ్రా లేని లోటును భర్తీ చేయడం కష్టం. నా దృష్టిలో అతను ప్రపంచంలో అత్యుత్తమ బౌలర్. ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లో అయినా.. ప్రశాంతంగా ఉండే వ్యక్తి. ఐసీసీ టోర్నమెంట్‌లో అలా ఉండటం చాలా అవసరం. కానీ, ఇటీవలి ఫామ్ ప్రకారం ఈ టోర్నమెంట్‌లో భారత్‌యే ఫేవరేట్. ఓ వైపు అనుభవం కలిగిన ఆటగాళ్లు, మరోవైపు యువకులతో జట్టు పటిష్టంగా ఉంది. శుభ్‌మాన్ గిల్ రాణిస్తుండగా.. రోహిత్ శర్మ తిరిగి ఫామ్‌లోకి వచ్చాడు. ఏలాగూ విరాట్ కోహ్లీ ఉండనే ఉన్నాడు. కాబట్టి ఈ టోర్మమెంట్ టైటిల్‌ని అందుకొనే సత్తా భారత్‌కి ఉంది' అని ధవన్ అన్నారు.

## మరో భాషా యుద్ధమే

ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ తమిళనాడు: "ఫాసిస్ట్ బిజెపి ప్రభుత్వం" తమిళుల మనోభావాలను వినడానికి నిరాకరిస్తే తమిళనాడు మరో "భాషా యుద్ధం" ప్రారంభించడానికి వెనుకాడదని డిఎంకె యువజన విభాగం నాయకుడు, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మంగళవారం అన్నారు. "1938 నాటి హిందీ వ్యతిరేక ఆందోళనలో ఇద్దరు తమిళులు తమ ప్రాణాలను త్యాగం చేశారు. 1965లో వందలాది మంది యువకులు తమ ప్రాణాలను అర్పించారు. ఇప్పుడు, మనం 2025లో ఉన్నాము. హిందీని మనపై రుద్దితే, తమిళం మరియు మన హక్కులను కాపాడుకోవడానికి వంద మంది కాదు, వేలాది మంది యువత తమ ప్రాణాలను త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నారు" అని ఉదయనిధి స్టాలిన్ అన్నారు. బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి నిధులు కేటాయించడానికి నిరాకరించడాన్ని వ్యతిరేకిస్తూ డిఎంకె నేతృత్వంలోని ఇండియా బ్లాక్ పార్టీలు నిరసన తెలిపారు. ఉదయనిధి మాట్లాడుతూ.. గత 100 సంవత్సరాలలో తమిళనాడులో ప్రధాన నిరసనలు రెండు కారణాల వల్ల జరిగాయని ఉదయనిధి అన్నారు. ఒకటి విద్య కోసం, మరొకటి హిందీ విధించడం కోసమని తెలిపారు. 'మోదీ వెనక్కి వెళ్లండి' నిరసనలు 'మోదీ బయటకు వెళ్లండి' నిరసనలుగా మారుతాయని ధ్వజమెత్తారు. బిజెపి ప్రభుత్వం తమను బెదిరించడం కొనసాగించకూడదని, ఇది పెరియార్ భూమి, అన్నా భూమి, కలైంజర్ భూమి మరియు మన ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ పాలించే 'ఆత్మగౌరవ భూమి' అని ఉదయనిధి అన్నారు. ఈ నిరసనలో పాల్గొన్న వీసీకే అధ్యక్షుడు తోల్ తిరుమావళవన్ మాట్లాడుతూ, హిందీని విధించడం వెనుక బిజెపి ప్రభుత్వం ఉద్దేశం 'ఒకే దేశం, ఒకే భాష' అనే విధానాన్ని అమలు చేయడం, హిందీని జాతీయ భాషగా చేయడమేనని అన్నారు. ద్రావిడర్ కజగం అధ్యక్షుడు కె వీరమణి, డిఎంకె కోశాధికారి టిఆర్‌బాలు, టిఎన్‌సిసి అధ్యక్షుడు కె సెల్వపెరుంతగై, ఎండిఎంకె నేత వైకో, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి షణ్ముగం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఆర్ ముత్తరసన్, తమిళగ వజ్వురిమై కట్చి వ్యవస్థాపకుడు టి వెల్మురుగన్, కెఎండికె అధ్యక్షుడు ఇఆర్ ఈశ్వరన్ నిరసనలో పాల్గొన్నారు.



# ఫేవరేట్‌గా బరిలోకి టీమిండియా

మినీ ప్రపంచకప్.. ఐసీసీ మెగా చాంపియన్ టోర్నీకి వేళయింది. మరికొన్ని గంటల్లో నువ్వా నేనా అనే రేంజ్‌లో మ్యాచ్ ఆరంభంకాబోతోంది. దుమ్ము దులిపేదెవరు.. దంచికొట్టేదెవరు.. ఫైనల్‌గా టోర్నీలో మీసం మెలేసేదెవరు? చాలా గ్యాప్ తర్వాత జరుగుతున్న ఈ ఎడిషన్‌పై ఎన్నో అంచనాలు ఉన్నాయి. ప్రతిష్టాత్మక టోర్నీ మ్యాచ్‌లు చూసేందుకు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎనిమిదేళ్ల గ్యాప్ తర్వాత అభిమానుల ముందుకొస్తోంది ప్రతిష్టాత్మక ఐసీసీ చాంపియన్ ట్రోఫీ. ఇవాళ్టి నుంచి జరిగే ట్రోఫీలో టీమిండియా ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. 12ఏళ్ల కిందట మెగా టోర్నీలో విజేతగా నిలిచింది భారత్. ఇప్పుడు మరోసారి టైటిల్ గెలవడమే టార్గెట్‌గా పెట్టుకుంది. అయితే అరబ్ గడ్డపై టీమిండియా అన్ని విభాగాల్లో సత్తా చాటాల్సిన అవసరం ఉంది. రోహిత్, కోహ్లీ, గిల్, శ్రేయస్, పాండ్యా, అక్షర్ పటేల్, జడేజాలతో బ్యాటింగ్ బలంగా కనిపిస్తోంది. కుల్దీప్, వరుణ్ చక్రవర్తి, వాషింగ్టన్ సుందర్‌ల రూపంలో నాణ్యమైన స్పిన్నర్లు ఉన్నారు. దుబాయ్ వికెట్లు స్పిన్‌కి అనుకూలిస్తే వీళ్లకు తిరుగుండదు. బ్యాటింగ్, స్పిన్ బాగానే ఉన్నా.. పేస్ బౌలింగ్‌లోనే ఇబ్బందులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా స్టార్ పేసర్ బుమ్రా లేకపోవడం టీమ్‌కి అతిపెద్ద లోటుగా కనిపిస్తోంది. షమీ, హర్షిత్ ఎలా రాణిస్తారన్నది కీలకంగా మారింది. పాక్ ఆతిథ్యం ఇస్తున్న ఈ టోర్నీలో విజేతగా నిలవాలని అన్ని జట్లు పట్టుదలగా ఉన్నాయి. అయితే కరాచీ స్టేడియంపై భారత జెండా లేకుండానే ప్రారంభ వేడుకలకి సిద్ధమైంది పాక్. ట్రోఫీలో ఆడే అన్ని దేశాల జాతీయ పతాకాలు స్టేడియంలో ఎగరవేయడం ఆనవాయితీ. భారత్ మినహా మిగతా దేశాల జెండాలు కనిపించాయి. ఈ పరిణామంపై పెద్ద ఎత్తున విమర్శలొచ్చాయి. మరోవైపు సొంత దేశంలో టోర్నీ జరుగుతుండటంతో కప్పు కొట్టేయాలని పాక్ ఉవ్విళ్లూరుతోంది. ఇందులో తప్పేం లేకపోయినా.. పాక్ ప్రధాని షరీఫ్ భారత్‌ను లక్ష్యంగా చేసుకుని కామెంట్లు చేయడం వివాదాస్పదంగా మారింది. చాంపియన్ ట్రోఫిని సొంతం చేసుకుంటే సరిపోదని.. చిరకాల ప్రత్యర్థి టీమిండియాను ఓడించాలన్నారు. ఇంత ఓవరాక్షన్ అవసరమా అంటూ దాయాదికి ఇచ్చిపడేశారు నెటిజన్స్. 2021 టీ20 వరల్డ్ కప్‌లో ఓటమి మినహా.. ఐసీసీ టోర్నీలో ఆడిన ప్రతీసారి టీమిండియానే గెలిచిందని గుర్తు చేస్తున్నారు. ఇక బంగ్లా కూడా కాస్త ఓవర్‌గానే రియాక్ట్ అయింది. పసి కూనలం అని లైట్ తీసుకోకండి.. ఈసారి కప్పు మాదేనని గొప్పలకు పోయింది. ఈ స్టేట్‌మెంట్‌పైనా సెటైర్ల వర్షం కురిసింది. ఇప్పటిదాకా చాంపియన్ ట్రోపి 8సార్లు జరిగింది. ఇది తొమ్మిదో ఎడిషన్. భారత్, ఆసీస్ టీమ్‌లు చెరో రెండుసార్లు టోర్నీ విజేతలుగా నిలిచాయి. ట్రోఫీ ప్రైజ్‌మనీ భారీగా పెంచింది ఐసీసీ. 2017లో చివరిసారిగా టోర్నీ జరిగినప్పటితో పోలిస్తే 53శాతం పెంచింది. దాదాపు 60కోట్ల ప్రైజ్‌మనీ అన్ని టీమ్‌లకు పంచనుంది. విన్నర్‌కి 20.8 కోట్లు.. రన్నరప్‌కి 10.4%ాా% సెమీ ఫైనలిస్ట్‌కి 5.2కోట్లు అందించనుంది. అలాగే చివరి ప్లేస్‌లో నిలిచిన టీమ్‌కి కూడా 1.22 కోట్లు ఇవ్వనుంది.

## సారంగపాణి విడుదలకు కుదరని జాతకం



కారణం ఏదైనా ఒక చిన్న సినిమా విడుదల వాయిదా పడిందంటే దానికి మళ్ళీ సరైన డేట్ ని వెతుక్కోవడం నిర్మాతలకు కంటి మీద కునుకు రానంత సమస్యగా మారిపోయింది. ప్రస్తుతం సారంగపాణి జాతకం పరిస్థితి అచ్చం ఇలాగే ఉంది. ప్రియదర్శి హీరోగా ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వంలో రూపొందిన ఈ కామెడీ ఎంటర్ టైనర్ ఎప్పుడో షూటింగ్ పూర్తి చేసుకుంది. గత ఏడాది డిసెంబర్ 20 లాక్ చేసుకుని ఆ మేరకు కొన్నిరోజులు ప్రమోషన్లు చేసుకున్నారు. పుష్ప 2 జోరు విపరీతంగా ఉండటం, నితిన్ రాబిన్ హుడ్ అదే తేదీకి వస్తుందనే ప్రచారం నేపథ్యంలో సారంగపాణి టీమ్ పోస్ట్ పోన్ చేసుకున్నారు. తీరా చూస్తే ఇప్పుడదే సమస్యయ్యింది. స్లాట్లన్నీ బుక్ అయిపోతున్నాయి. ఫిబ్రవరిలో తెద్దామంటే అదంతా సేఫ్ సీజన్ కాదని వెనుకడుగు వేశారు. ఎలాగూ తండేల్ ఉంది కదా దానికి ఎదురెళ్ళడం ఎందుకని ఆగారు. ప్రేమికుల రోజున లైలా, బ్రహ్మా ఆనందం ఉన్నాయి. తొలుత దిల్ రుబా కూడా ఉండేది కానీ తర్వాత తప్పుకుంది. ఇప్పుడు మజాకాతో మంత్ ఎండింగ్ ముగిసిపోనుంది. పోనీ మార్చి మొదటి వారం చూద్దామా అంటే ఓటిటి డీల్ కు సంబంధించి ఏదో వ్యవహారం పెండింగ్ ఉందట. ఇది త్వరగా తేలకపోతే ఇంకొంత ఆలస్యం తప్పదు. మార్చి నెలాఖరులో తీవ్రమైన పోటీ ఉంది. అలాని సారంగపాణి జాతకం ఏదో ఆషామాషీ క్యాస్టింగ్ తో తీసింది కాదు. టైటిల్ రోల్ ప్రియదర్శి పోషించాడు. వెన్నెల కిషోర్, వైవా హర్ష, నరేష్, అవసరాల శ్రీనివాస్, తనికెళ్ళ భరణి లాంటి సీనియర్ తారాగణం ఉంది. వివేక్ సాగర్ సంగీతం అందించగా టాప్ కెమెరామెన్ పిజి విందా ఛాయాగ్రహణం సమకూర్చారు.

## విలన్ మీద కోపం స్క్రీన్ చించేసిన ప్రేక్షకుడు

చావా వసూళ్లలోనే కాదు ఇతరత్రా విషయాల్లోనూ సంచలనాలు నమోదు చేస్తోంది. ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాల్లోని ప్రేక్షకులు క్లైమాక్స్ అయ్యాక విపరీత భావోద్వేగాలకు గురై సీట్ల దగ్గర నిలబడి జై శంభాజీ నినాదాలు చేస్తూ కన్నీళ్లు పెట్టుకుంటున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. కొందరు ఏకంగా గుర్రాలు ఎక్కి థియేటర్లకు వస్తున్నారు. శివాజీ వేషధారణతో ఆకట్టుకుంటున్న ఆడియన్స్ కనిపిస్తున్నారు. ఇవన్నీ పాజిటివ్ గా చెప్పుకోవడానికి ఉదాహరణగా పనికొచ్చేవి. దీనికి ఇంకో కోణం ఉంది. అదేంటో చూస్తే సినిమా ప్రభావం జనాల మీద ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. గుజరాత్ రాష్ట్రంలోని భరుచ్ నగరంలో ఉన్న ఆర్కె సినిమాస్ మల్టీప్లెక్స్ లో నిన్న రాత్రి చావా సెకండ్ షోకు జయేష్ వాసవ అనే వ్యక్తి వచ్చాడు. బాగా తాగి ఉన్నప్పటికీ ఆ వాసన తెలియనివ్వకుండా సిబ్బందిని మేనేజ్ చేసి లోపలికి వెళ్ళాడు. రాత్రి 11 గంటల 45 నిముషాల సమయంలో హఠాత్తుగా స్క్రీన్ మీద విరుచుకుపడి నిప్పును ఆర్పే ఎక్స్ టింగిషర్ తో చింపేయడం మొదలుపెట్టాడు. దానికి కారణం ఏంటయ్యా అంటే శంభాజీ మహారాజ్ ని ఔరంగజేబు చిత్రహింసలు పెట్టడం తట్టుకోలేక ఆ పాత్ర పోషించిన అక్షయ్ ఖన్నాని చంపాలనే ఉద్దేశంతో దీనికి తెగబడ్డాడట. ఇది జరిగినంత సేపూ హాల్లో తీవ్ర కలకలం రేగింది. ఇతను చేసిన ఘనకార్యం వల్ల థియేటర్ కు సుమారు రెండు లక్షల దాకా నష్టం వాటిల్లింది. మరుసటి రోజు కొన్ని షోలు క్యాన్సిల్ చేయాల్సి వచ్చింది. వాటిని అడ్వాన్స్ బుకింగ్ చేసుకున్న ప్రేక్షకులకు రీ ఫండ్ చేశారు.



# పాతికేళ్ల తర్వాత కలుస్తున్న 'వాలి' జంట

అజిత్ కెరీర్ ని మలుపు తిప్పిన సినిమాల్లో వాలి ప్రధానమైంది. దర్శకుడు ఎస్జె సూర్య ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసిన బ్లాక్ బస్టర్ కూడా ఇదే. తమిళంలోనే కాక తెలుగులోనూ సూపర్ హిట్ కొట్టింది. అన్నదమ్ములుగా ఒక నెగటివ్ ఒక పాజిటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్స్ ని అజిత్ పోషించిన తీరు గురించి ఎంత చెప్పినా తక్కువే. బావ కళ్ళలో పడి నలిగిపోయే హీరోయిన్ గా సిమ్రాన్ కూడా మంచి పెర్ఫార్మన్స్ ఇచ్చింది. దేవా పాటలు మ్యూజిక్ లవర్స్ ని ఊపేశాయి. తర్వాత ఈ ఇద్దరు ఉన్నయ్ కోడు ఎన్నై చేశారు కానీ అది ఫ్లాప్ అయ్యింది. నవీన్ వద్దే పెళ్లి రీమేక్ అవళ్ వరువాళా మంచి విజయం సాధించింది. ఇదంతా పాతికేళ్ల క్రితం నాటి ముచ్చట. తర్వాత అజిత్, సిమ్రాన్ కలయికలో సినిమా రాలేదు. మళ్ళీ ఇన్ని సంవత్సరాల తర్వాత తెరమీద కలవబోతున్నట్టు చెన్నై అప్డేట్. ఆధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న గుడ్ బ్యాడ్ అగ్లీలో సిమ్రాన్ కో స్పెషల్ క్యామియో ఇచ్చారట. ఇంకా అధికారికంగా ప్రకటించలేదు కానీ దాదాపుగా లాకైనట్టే. అజిత్ కు వీరాభిమాని అయిన ఆధిక్ కు వాలి ఫేవరెట్ మూవీ. అందుకే ఆ కాంబోని ఈ రూపంలో అయినా రిపీట్ చేయాలనే ఉద్దేశంతో స్పెషల్ ఎపిసోడ్ డిజైన్ చేశాడట. సపోర్టింగ్ ఆర్టిస్టుగా మారిపోయిన సిమ్రాన్ తో అజిత్ కు ఎలాంటి సీన్లు ఉండబోతున్నాయో. ఏప్రిల్ 10 విడుదల కాబోతున్న గుడ్ బ్యాడ్ అగ్లీ మీద అభిమానులు విపరీతమైన అంచనాలు పెట్టుకున్నారు. విడాముయార్చి (పట్టుదల) తీవ్రంగా నిరాశ పరచడంలో పుష్ప నిర్మాతలు బ్లాక్ బస్టర్ ఇస్తారనే నమ్మకంతో ఎదురు చూస్తున్నారు.



## సమ్మర్ మరింత కళ తప్పబోతోందా?

తెలుగు సినిమాలకు అనే కాదు.. మొత్తంగా ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీకి కాసుల వర్షం కురిపించే లాంగ్ సీజన్ అంటే.. వేసవినే. సినిమాలకు మహారాజ పోషకులైన యూత్ అంతా ఆ టైంలో పరీక్షలు పూర్తి చేసుకుని ఖాళీగా ఉంటారు. సెలవుల్లో సినిమాలు ఎంజాయ్ చేయాలనుకుంటారు. ఫ్యామిలీ ఆడియన్స్ సైతం ఏసీ థియేటర్లలో కూర్చుని సినిమాలు ఆస్వాదించాలని చూస్తారు. అందుకే వేసవిలో పెద్ద పెద్ద సినిమాలను రిలీజ్ చేస్తుంటారు. ప్రతి వారం క్రేజీ మూవీ రిలీజవుతుంటుంది.కానీ ఈ మధ్య వేసవి సినిమాల విషయంలో టాలీవుడ్ ప్లానింగ్ సరిగా ఉండట్లేదు. కొవిడ్ దగ్గర్నుంచి ప్రణాళికలన్నీ దెబ్బ తింటున్నాయి. గత వేసవిలో ఒక్కటంటే ఒక్క పెద్ద సినిమా లేకపోయింది. ఈ ఏడాది కూడా పరిస్థితి భిన్నంగా ఉండేలా లేదు. రాజా సాబ్, విశ్వంభర.. ఇలా ఒక్కొక్కటిగా పెద్ద సినిమాలు వేసవి రేసు నుంచి తప్పుకుంటున్నాయి. వేసవికి షెడ్యూల్ చేసిన ఈ చిత్రాలు వాయిదా పడడం అనివార్యం. అధికారిక ప్రకటన అయితే రాలేదు కానీ.. ఇవి సమ్మర్లో రావన్నది మాత్రం స్పష్టం. పవన్ కళ్యాణ్ సినిమా 'హరిహర వీరమల్లు' కూడా వాయిదా పడడం పక్కా అని అంటున్నారు. 'కన్నప్ప' మినహాయిస్తే ఒక స్థాయి ఉన్న సినిమాలేవీ సమ్మర్లో రిలీజ్ కావట్లేదు. ఇప్పుడు వేసవి మరింత కళ తప్పే అప్డేట్ ఒకటి బయటికి వచ్చింది. సూపర్ స్టార్ రజినీకాంత్ చిత్రం 'కూలీ'తో అయినా సర్దుకుపోదాం అంటే ఇప్పుడు దాన్ని కూడా వాయిదా వేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. రజినీ సినిమా అంటే తెలుగులోనూ మంచి క్రేజ్ ఉంటుంది.



## తారక్ మీద ప్రెజర్ పడుతోందా



దేవర బ్లాక్ బస్టర్ సక్సెస్ తర్వాత జూనియర్ ఎన్టీఆర్ చేస్తున్న వార్ 2 షూటింగ్ ఇంకా పూర్తి కాలేదు. కొంత పార్ట్ బ్యాలన్స్ ఉంది. ఆగస్ట్ 14 విడుదల తేదీని గత ఏడాదే ప్రకటించిన యష్ రాజ్ ఫిలింస్ ఆ తేదీని మిస్ చేసుకోకుండా ఉండేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. చాలా అరుదుగా ఈ ప్రొడక్షన్ హౌస్ లో వాయిదాలు ఉంటాయి కాబట్టి అభిమానులు ఆ నమ్మకంతోనే ఉన్నారు. అయితే హృతిక్ రోషన్, తారక్ డేట్లు సర్దుబాటు అవుతున్నప్పటికీ కీలకమైన ఇతర ఆర్టిస్టుల వల్ల కొంత జాప్యం అవుతుందని ముంబై టాక్. లేదంటే ఈపాటికి గుమ్మడికాయ కొట్టేసి పోస్ట్ ప్రొడక్షన్ ని పూర్తి స్వింగ్ లో పెట్టేవాళ్ళు.అసలు ట్విస్ట్ ఏంటంటే ఇంకా ఇద్దరు హీరోల కాంబో పాట షూట్ జరగలేదు. ఈ స్పెషల్ సాంగ్ కోసం పలువురు హీరోయిన్లను సంప్రదిస్తున్నారు కానీ రకరకాల కారణాలతో ఎవరూ లాక్ కాలేదు. ఫిబ్రవరి మినహాయిస్తే చేతిలో కేవలం అయిదు నెలల సమయం మాత్రమే ఉంది. ఇందులోనే ప్రమోషన్లు కూడా చేసుకోవాలి. ఇది కావడం లేదు కాబట్టి ప్రశాంత్ నీల్ సెట్స్ లో తారక్ అడుగు పెట్టలేకపోతున్నాడట. ఎందుకంటే నీల్ మూవీ కోసం పూర్తిగా మేకోవర్ చేసుకోవాలి. అలా అయితే వార్ 2 కి అది సెట్ కాదు. 2026 సంక్రాంతికి తారక్ నీల్ సినిమా రిలీజ్ చేయాలనేది మైత్రి మూవీ మేకర్స్ పెట్టుకున్న టార్గెట్. ఏమవుతుందనేది ఇప్పటికిప్పుడు చెప్పలేం కానీ ఇంకొద్దిరోజులు ఆగి చూడాల్సిందే. హీరో లేని సన్నివేశాలు ఆల్రెడీ నీల్ షూట్ చేసే పనిలో ఉన్నట్టు అప్డేట్ ఉంది.

## నేషనల్ క్రష్ కోసం నేచురల్ స్టార్ ప్రయత్నాలా!



నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ది ప్యారడైజ్ తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇందులోని నానికి జోడీగా హీరోయిన్ ఎంపిక కాలేదు. శ్రద్ధా కపూర్, మృణాల్ ఠాకూర్ పేర్లు తెరపైకి వచ్చాయి గానీ ఎవరూ ఫైనల్ ఆలేదు. శ్రద్ధా కపూర్ భారీ పారితోషికం డిమాండ్ చేయడంతో మేకర్స్ లైట్ తీసుకున్నారు. మృణాల్ ఠాకూర్ విషయంలో మేకర్స్ అంత ఆసక్తిగానూ లేరు. మళ్లీ అదే హీరోయిన్ అయితే ప్రేక్షకులకు ఫ్రెష్ ఫీలింగ్ రాదు? అన్న కోణంలో వెనకడుగు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా రేసులోకి నేషనల్ క్రష్ రష్మికా మందన్నా పేరు కూడా వచ్చింది. నానికి జోడీగా రష్మిక అయితే పర్ఫెక్ట్ గా ఉంటుందని శ్రీకాంత్ భావిస్తున్నాడుట. తాను రాసిన పాత్రకు కూడా అమ్మడు పక్కాగా సూటవుతుందిట. దీంతో ఆమె డేట్ల కోసం నాని ప్రతయ్నాలు చేస్తున్నట్లు సమాచారం. సమంతకు ఐకానిక్ గోల్డ్ అవార్డు.. రష్మిక నటిగా చాలా బిజీగా ఉంది. తెలుగు, హిందీ సినిమాలతో క్షణం తీరిక లేకుండా గడుపుతుంది. ఎక్కువగా బాలీవుడ్ పైనే ఫోకస్ పెట్టి పని చేస్తోంది. ఈ నేపథ్యంలో తెలుగు సినిమా కమిట్ అవుతుందా? అన్న సందేహం ఉంది. అదుకే నేరుగా నాని నే ఆమెని రంగంలోకి దించడానికి దిగినట్లు తెలుస్తోంది. నాని అమ్మడిని కన్విన్స్ చేసినా? భారీ పారితోషికం డిమాండ్ చేస్తుంది. ఆమె పాన్ ఇండియా మార్కెట్ ని దృష్టిలో పెట్టుకునే డిమాండ్ చేస్తుంది. అయితే నిర్మాతలు కూడా రష్మిక అడిగినంత ఇవ్వాలనే ఆలోచనలోనే ఉన్నట్లు సమాచారం.

# మరో ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్న సమంత

'ఏం మాయ చేశావే' సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన సుందరి సమంత. తొలి సినిమాతోనే భారీ హిట్ అందుకున్న ఈ బ్యూటీ ఆ తర్వాత కొద్దికాలంలోనే ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్‌గా మారిపోయింది. ఇటు తెలుగు, అటు తమిళంలో స్టార్ హీరోలతో నటించి ఎన్నో అవార్డులను సొంతం చేసుకుంది. అయితే నటుడు నాగచైతన్యని వివాహం చేసుకున్న సమంత కొన్ని సంవత్సరాల తర్వాత అతనితో విడాకులు తీసుకుంది. ఆ తర్వాత తెలుగులో సినిమాలు చేయడం తగ్గించి బాలీవుడ్‌పై దృష్టి పెట్టింది ఈ భామ.బాలీవుడ్‌లో రాజ్ అండ్ డికె కాంబినేషన్‌లో వచ్చిన 'ది ఫ్యామిలీ మ్యాన్-2' సిరీస్‌తో భారీ సక్సెస్‌ని అందుకున్న సమంత.. అదే దర్శక ద్వయం తెరకెక్కించిన సిటాడెల్: హనీ బన్నీ సిరీస్‌తో రీసెంట్‌గా పలకరించింది. ఈ సిరీస్‌లో సమంత వరుణ్ ధవన్‌కు జోడీగా నటించింది. పూర్తి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ సిరీస్ ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోలేకపోయినా.. సమంత నటనకు మాత్రం మంచి గుర్తింపు వచ్చింది. తాజాగా ఈ సిరీస్‌కి గాను ఉత్తమ హీరోయిన్‌గా సమంత ప్రతిష్టాత్మక ఐకానిక్ గోల్డ్ అవార్డును సొంతం చేసుకుంది. అంతేకాక.. ఈ సిరీస్‌కి కూడా బెస్ట్ వెబ్ సిరీస్ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా దర్శకుడు డికె మాట్లాడుతూ.. "ఈ వెబ్‌సిరీస్ వెనుక ఎంతో కష్టం ఉంది. అవార్డుల రూపంలో మీరు చూపిస్తున్న ప్రేమకు ధన్యవాదాలు" అని అన్నారు. అవార్డు గెలిచినందుకు సమంతకు అభిమానులు అభినందనలు తెలియజేస్తున్నారు.

